www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, 25.04.2023
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 193

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## కులగణనకు భయపడుతున్న మోడీ

- అడ్డుకోవడం ఎవరితరం కాదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. తమను తాము దేశభక్తులుగా చెప్పుకునే వారు కుల గణన అనే ఎక్స్‌రే రిపోర్టుకు భయపడుతున్నారని విమర్శించారు. దాన్ని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని, కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలుత జరగబోయే ప్రక్రియ కులగణనే అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం దిల్లీలో జరిగిన సామాజిక న్యాయ్ మిగతా 2లో

## కేసీఆర్ దమ్ముంటే కాళేశ్వరం రండి

- ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతాం
- హరీశ్ రిజైన్ లెటర్ జేబులో ఉంచుకో
- కేసీఆర్ మాదిరిగా మాట తప్పొద్దు
- టీవీ చానల్ లో కూర్చొని ప్రగల్భాలు ఎందుకు?
- కిషన్ రెడ్డి కేంద్రమంత్రి అయి ఏం చేశారు?
- హైదరాబాద్ కు వరద వస్తే రూపాయి అయినా ఇచ్చారా?
- దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి
- మోడీ దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నారు
- జనజాతర బహిరంగసభల్లో సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ''రైతు రుణమాఫీ చేస్తే హరీశ్‌రావు రాజీనామా చేస్తామంటున్నారు. ఆగస్టు 15లోపు రూ.2లక్షలు రుణమాఫీ చేసి తీరుతాం. హరీశ్‌రావు రాజీనామా పత్రం జేబులో పెట్టుకోవాలి. కేసీఆర్ మాదిరిగా హరీశ్‌రావు మాట తప్పవద్దు'' అని సీఎం సూచించారు.
రుణమాఫీ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఉదయం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ''సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నా. ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. శుక్రవారం అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు నేను వస్తా. సీఎం రేవంత్ కూడా అక్కడికి వచ్చి ఆగస్టు 15లోపు రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేస్తానని ప్రమాణం చేయాలి. హామీని నిలబెట్టుకుంటే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ ఉప ఎన్నికలోనూ పోటీ చేయను. మాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా?'' అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై వరంగల్ సభలో సీఎం స్పందించారు.

### కేసీఆర్.. పచ్చి అబద్ధాలు చెబుతున్నారు

ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ''ప్రజలకు నిస్వార్థంగా సేవలందించే నాయకులు కావాలి. ఎంపీ టికెట్ కోసం కడియం శ్రీహరి కాంగ్రెస్‌ను సంప్రదించలేదు. కడియం వద్దకు కాంగ్రెస్ పెద్దలను పంపించాం. మెదడు కరిగించి కాళేశ్వరం మిగతా 2లో

## ఎంపీలు గెలిపించండ్రి.. కాంగ్రెస్ మెడలు వంచుతం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బలం ఇస్తేనే.. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి హామీలను అమలు చేయిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బస్‌యాత్రలో భాగంగా బుధవారం మిర్యాలగూడలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తమంటున్నరు. కేసీఆర్‌ను తీసుకుపోయి చర్లపల్లి జైలులో వేస్తమంటరు. జైళ్లకు.. తోకమట్టకు కేసీఆర్ భయపడుతడా? అట్ల భయపడితే తెలంగాణ వచ్చేదా? 15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణను తెచ్చాం. ఈ రోజు నిన్ను జైలులో వేస్తాం. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం. నీ గుడ్లుపీకి గోళీలు ఆడుతం.. ఇదా ఓ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా. మిమ్మల్ని పండపెట్టి తొక్కుతం ఇదే భాషనా ? ఓ ముఖ్యమంత్రి నుంచి ఆశించేది ఇదేనా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాషా..

'15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించిన వ్యక్తి.. 10 సంవత్సరాలు తెలంగాణను ప్రజలను కులం, మతం, వర్గమనే బేధం లేకుండా అన్నివర్గాల ప్రజలను బ్రహ్మాండంగా చేసిన వ్యక్తిని పట్టుకొని.. నీ గుడ్లు పీకుతా.. నీ పేగులు మెడలో వేసుకుంటా. నిన్ను జైలులో వేస్తా ఇదా మాట్లాడాల్సిన భాషా. ప్రజలు ఆలోచన చేయాలి. అన్నీ అబద్ధాలు చెబుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి.. బోగస్ మాటలు చెబుతూ.. ఇచ్చిన హామీలను ఎగవెట్టి.. ఆరు హామీలకు పంగనామం పెట్టి.. ఈ రోజులు చేతులు ఎత్తేసి అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నరు. ఎంత మంచిగ నీరు వస్తుండే నాగార్జున సాగర్‌లో. ఎంత బ్రహ్మాండంగా పండుతుండే. మాకు చాలా సంతోషంగా ఉంటుండే. 18 పంటలు పండించాం సాగర్ కింద. చివరి భూములకు కూడా నీళ్లు ఇచ్చాం. కృష్ణలో నీళ్లు తక్కువైనా కాళేశ్వరం నీళ్లు తెచ్చి.. మూసీ నదిలో వేసి.. ఉదయసముద్రానికి తీసుకువచ్చి.. పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌కి కలపాలి.. శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజలకు కరువు ఉండకూడదని ప్రణాళికలు రూపొందించాం. కానీ, ఇవాళ అన్నీ బంద్.



### తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం..

'ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జునసాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి అప్పగించారు. మీరంతా కళ్లారా చూశారు. మీ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హామీలు ఇచ్చారు. 420 హామీలు ఇచ్చి.. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు మీకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్.

### కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తామంటున్నరు..

'కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తాం అంటున్నరు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుణ్యమా అని మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆయనను గౌరవించాలని.. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తులో హిమాలయమంత అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్‌లో పెడితే.. మొన్న జయంతి రోజున ముఖ్యమంత్రి.. మంత్రులు ఎవరూ పోలేదు. ఆ మహనీయుడికి ఒక్క దండ వేయలేదు. మిగతా 2లో

## ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

- పంతం నెగ్గించుకున్న పొంగులేటి, పొన్నం
- ఖమ్మం అభ్యర్థిగా రామసహాయం రఘురాం
- కరీంనగర్ అభ్యర్థిగా రాజేందర్ రావు, హైదరాబాద్ అభ్యర్థిగా మహమ్మద్ సమీర్
- ఖమ్మం స్థానం భట్టి సతీమణికి నిరాకరణ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు, కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న
- వియ్యంకుడికి ఇప్పించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వివరాలు 2లో

## రుణమాఫీ, రైతుభరోసా పెంపు ఎప్పుడు..

బీజేపీ నేత డీకే అరుణ

వివరాలు 2లో



## ఇంటర్ ఫలితాలు విడుదల

- ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ ఫలితాలు ఒకేసారి విడుదల
- ఫస్ట్ ఇయర్ 60.01,సెకండ్ ఇయర్ 64.19 శాతం ఉత్తీర్ణత
- ఫస్ట్ ఇయర్ రంగారెడ్డి జిల్లా, సెకండ్ ఇయర్ ములుగు జిల్లా ప్రథమ స్థానాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చేశాయి. మొత్తం 9.81 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బోర్డు ఒకేసారి విడుదల చేసింది. ఫస్ట్ ఇయర్లో 60.01 శాతం మంది విద్యార్థులు పాసవగా, సెకండ్ ఇయర్లో 64.19 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఎప్పటిలాగే బాలురపై బాలికలు మరోసారి పైచేయి సాధించారు. మొత్తంగా ప్రథమ సంవత్సర ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. ఇక ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ములుగు జిల్లా ప్రథమ స్థానం సాధించగా, మేడ్చల్‌మల్కాజిగిరి మిగతా 2లో

## వారసత్వ సంపదనూ వదలరు

### దాని మీద కూడా పన్ను వేస్తారు

- కాంగ్రెస్ ఆలోచనలు దుర్మార్గంగా ఉన్నాయి
- రాహుల్ వారసత్వ రాజకీయాలు, పదవులు అనుభవించొచ్చు
- కానీ దేశ ప్రజలు మాత్రం వారసత్వ ఆస్తులు తీసుకోవద్దా?
- ఛత్తీస్ గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోడీ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
వారసత్వ పన్ను గురించి కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ.. ఈ వ్యాఖ్యలపై స్పందించారు. చనిపోయిన వ్యక్తుల ఆస్తుల్నీ కాంగ్రెస్ దోచుకుంటుందని తీవ్రంగా విమర్శించారు. 'మధ్య తరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని కొంత కాలం క్రితం యువరాజు, రాజ కుటుంబం సలహాదారు చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ వారసత్వ పన్ను విధించడం గురించి మాట్లాడుతోంది. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా పొందిన సంపదపై పన్ను విధించాలని చెప్తోంది. మీరు చెమటోడ్చి కూడబెట్టిన సంపద.. మీ పిల్లలకు లభించదు. వ్యక్తులు బతికి ఉన్నప్పుడే కాకుండా మరణించిన తర్వాత కూడా వారి సొమ్మును దోచుకోవడం ఒక్కటే కాంగ్రెస్ సూత్రంలా ఉంది'' అని మోదీ ధ్వజమెత్తారు. ''కాంగ్రెస్ పార్టీ.. వారి పూర్వీకుల ఆస్తి అని ఆ వ్యక్తులు (గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి) మిగతా 2లో

## నల్గొండలో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు రావు

### మంత్రి ఉత్తమ్ కూమార్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
నల్గొండలో బీజేపీ, బీఆర్ఎస్ పై డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి, నల్గొండ జిల్లాకి ఏమీ చేయని బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ మనుగడ ఉండదని ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్కు వచ్చే సీట్లు 'సున్న' అని వ్యాఖ్యానించారు. నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. రఘువీర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీలపై మండిపడ్డారు. రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామన్న బీజేపీ ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆరోపించారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లనే జిల్లాలో అభివృద్ధి జరగలేదన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నానని చెప్పారు. పార్టీ ఘన విజయం సాధించేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ మనుగడ కోల్పోతుందని జోస్యం చెప్పారు. అంతకు ముందు నల్గొండ కాంగ్రెస్ మిగతా 2లో



# కేసీఆర్ దమ్ముంటే కాళేశ్వరం రండి

మొదటిపేజీ తరువాయి

కట్టామని కేసీఆర్ చెబుతున్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టారు. మేడిగడ్డ మేడిపండు అయింది.. సుందిళ్ల సున్న అయింది. అన్నారం ఆకాశంలో కలిసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో చూడాలి. కేసీఆర్‌ను సూటిగా అడుగుతున్నా.. కాళేశ్వరం రండి చూద్దాం. అక్కడే కూర్చొని నిపుణులతో చర్చిద్దాం. కేసీఆర్‌కు దమ్ము, ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం రావాలి. ఆ పార్టీకి ఎక్కడా డిపాజిట్లు వచ్చే పరిస్థితులు లేవు.

అసెంబ్లీకి రాని కేసీఆర్... టీవీ స్టూడియోల్లో గంటల పాటు కూర్చొని ప్రగల్భాలు పలుకుతున్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన ఆయన పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వరంగల్ అంటే దేశానికి తలమానికమైన పీవీ, కాళోజీ, జయశంకర్ గుర్తొస్తారు. హైదరాబాద్ మాదిరిగా వరంగల్‌కు ఔటర్ రింగ్‌రోడ్డుతో పాటు ఎయిర్‌పోర్టు నిర్మిస్తాం. ఈ నగరానికి మహర్దశ తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాం. కాకతీయ యూనివర్సిటీ నిర్వీర్యమైంది. వీసీతో పాటు బోధనాసిబ్బందిని నియమిస్తాం. యూనివర్సిటీని ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్య అందిస్తాం'' అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని.. కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

''ఆనాడు దత్తాత్రేయని ఓడించి.. అంజన్ కుమార్ యాదవ్ సికింద్రాబాద్‌లో మూడు రంగుల జెండా ఎగరేశారు. అప్పుడు కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ 3 రంగుల జెండా ఎగరేయబోతున్నారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహించబోతున్నారు. బీజేపీ నాయకులు గెలిచి కేంద్ర మంత్రులు అయినా హైదరాబాద్‌కు చేసిందేమిటి? వరదలు వచ్చి హైదరాబాద్ అతలాకుతలమైతే కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి నగరానికి చిల్లిగవ్వ తేలేదు. జంట నగరాల్లో మెట్రో రైలు రావడానికి కాంగ్రెస్సే కారణం.

భారాస అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే. అతని పరువు తీయడానికే సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారు. పద్మారావు నామినేషన్‌కు కేటీఆర్, కేసీఆర్ ఎందుకు రాలేదు? ఆయనకు వాళ్లు మద్దతు ఇవ్వడంలేదు. సికింద్రాబాద్ టికెట్‌ను భాజపాకు తాకట్టు పెట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం చేసే బాధ్యత మాది. నగరానికి కృష్ణా, గోదావరి జలాలు తెచ్చింది ఎవరో చర్చ పెడదాం.. ఇందుకు కేటీఆర్ సిద్ధమా? భారాసకు ఓటు వేస్తే మూసీలో వేసినట్లే. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే. మత సామరస్యాన్ని కాపాడింది మా పార్టీ. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. దేవుడిని ప్రధాని మోదీ బజారులోకి తీసుకొచ్చారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో నెగ్గాలని భాజపా చూస్తోంది'' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# ఎంపీలు గెలిపించండ్రి.. కాంగ్రెస్ మెడలు వంచుతం

మొదటిపేజీ తరువాయి

గేట్లకు తాళం వేశారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు దిక్కుమాలిన ప్రభుత్వం అంటూ తిట్టుకుంటూ వెళ్లారు. ఇవన్నీ అడ్డగోలు మాటలు.. నిందలు.. అవసరమైన కథలు చెబుతున్నరు తప్ప న్యాయం చేసే పరిస్థితి లేదు. ఇవాళ ప్రజలకు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల పక్షాన గట్టిగా కొట్లాడేటటువంటి పంచాయితీ పెద్ద కావాలి. ఆ పంచాయితీ పెద్ద ఎవరు కేసీఆరేనా? బీఆర్ఎస్ పార్టీయేనా? నిన్ననే అన్ని విషయాలు చెప్పాను. తప్పకుండా మళ్లీ మన రాజ్యమే వస్తది. అందులో అనుమానం లేదు. ఎవడూ ఆపలేడు. బ్రహ్మాండంగా తెలంగాణ.. మనం కలగన్న బంగారు తెలంగాణ అయ్యేదాక మనం అద్భుతంగా తీసుకుపోవాలి' అన్నారు.



### ఈ ప్రేమను జీవితాంతం మరిచిపోలేను..

'పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బలం ఇస్తే.. అది తెలంగాణ ప్రజల బలం అవుతుంది. తెలంగాణ ప్రజల శక్తి అవుతుంది. మీ తరఫున ప్రభుత్వం మెడలు వంచగలుగుతం. ఇవాళ మీరు చూపించిన ప్రేమ, పలికిన స్వాగతం నా జన్మలో మరిచిపోను. ఇంత అద్భుతంగా ఏర్పాట్లు చేసినందుకు సంతోషం. కానీ, మే 13వ తేదీ వరకు ఇదే ఉత్సాహం కొనసాగించి పార్లమెంట్ ఎన్నికల్లో కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలి. పది పన్నెండు ఎంపీలు గెలిస్తే తెలంగాణలో భూమి ఆకాశం ఒకటి చేసినంత పోరాటం చేస్తానని మనవి చేస్తున్నా. మీరు ఇచ్చే బలంతోనే కేసీఆర్, బీఆర్ఎస్ పోరాటం చేయగలుగుతుంది. న్యాయం చేయగలగుతరు. న్యాయం చేయగలుగుతరు. ఈ కాంగ్రెస్ మెడలు వంచగలుగుతరు. రైతులకు న్యాయం జరుగుతుంది. కరెంటు సక్కగ వస్తది. కాబట్టి దయచేసి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అందరినీ కోరుతున్నా'నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మళ్లీ మీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం, నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు.

### కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి..

'ఈ జిల్లాలో ఉన్న మంత్రులు కేసీఆర్‌ను తిట్టడం ఒకటే పని. కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి తప్పా.. పంటలు ఎండబెట్టారు.. రైతుబంధు ఎగ్గొట్టారు.. రైతుబంధు ఐదెకరాలు అని మాట్లాడుతున్నారు. ఏం పోయింది మీ అబ్బసొత్తా ? ఇచ్చేందుకు మీకు ఏం బాధైంది. ప్రభుత్వం సహాయం లేకుండా ప్రపంచంలో ఎక్కడా రైతులు వ్యవసాయం చేయడం లేదు. దాన్ని గమనించే భారతదేశంలో తొలిసారిగా రైతులకు అండగా ఉండాలని, అప్పలు తీరాలని బడ్జెట్ నుంచి రూ.15వేలు-రూ.16వేలకోట్లు పెట్టి రైతుబంధు ఇచ్చాం. నేను వస్తుంటే ఆర్జాలబావి దగ్గర బస్సును రైతులు ఆపారు. సార్ 20 రోజులైంది ధాన్యం తెచ్చి ధాన్యం కొనడం లేదని చెప్పారు. ఎందుకు వస్తుంది ఈ పరిస్థితి ? బీఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఇదే నరేంద్ర మోదీ వడ్లు కొన అని మొండి కేస్తే.. ముఖ్యమంత్రితో సహా తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఢిల్లీలో ధర్నా చేసి.. నరేంద్ర మోదీ మెడలు వంచి.. మా తెలంగాణ పండిస్తున్నది. న్యాయంగా కొనాలి అని చెప్పి కొనుగోలు చేసేలా చేశాం. మద్దతు ధర రూపాయి తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లలో వేశాం' అన్నారు.

### దద్దమ్మలు సాగర్‌ను కేంద్రం చేతుల్లో పెట్టారు..

'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండించాం. ఇవాళ ఈ రోజు ఏమైంది? సాగర్‌లో నీళ్లు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియదు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయింది కరెంటు ? ఏమైంది కరెంటుకు ? వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమర్థులు రాజ్యమేలుతున్నరు. కరెంటు ఎందుకు ఆగమవుతుంది' అంటూ రేవంత్ సర్కారును కేసీఆర్ ప్రశ్నించారు.

### ప్రజలను ఎందుకు బాధపెడుతున్నరు ?

'ప్రజలను ఎందుకు బాధలుపెడుతున్నరు? మిగులు కరెంటు ఉండే పద్ధతిలో మేం చేశాం. ఆ మాత్రం మీకు చేయచేతనైతలేదా? సరఫరా జరిగిన కరెంటును అలాగే ఇవ్వచ్చు కదా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? మిషన్ భగీరథతో మంచినీళ్లు తెచ్చి అర్బన్ ఏరియాలో.. మున్సిపల్ ఏరియాలో అన్నివర్గాల పేదలకు దొరకాలని ఒక్కరూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. ప్రతి ఇంట్లో నల్లా బిగించి ప్రతి ఇంటికీ నల్లా నీరందించాం. ఇవాళ మిషన్ భగీరథ ఎందుకు నడుపలేకపోతున్నరు. మీ తెలివితక్కువ తనం ఏందీ? దయచేసి ప్రజలు ఆలోచించాలి. ఆ నాడు నీళ్లకోస మే గోస. నాలుగైదు నెలలకే.. కేసీఆర్ పక్కకు జరుగంగనే ఎందుకు మాయమై పోయినయ్ ? ఎందుకు బాధపడుతున్నరు ? సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు.



# కులగణనకు భయపడుతున్న మోడీ

మొదటిపేజీ తరువాయి

సమ్మేళన్ సభలో రాహుల్ ప్రసంగించారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సృష్టించిన ఆదాయ అసమానతలు, ఎక్స్‌రే లాంటి కులగణన చేయాల్సిన అవసరం గురించి కాంగ్రెస్ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రస్తావించామని ఆయన తెలిపారు. దేశంలోని టాప్ 200 కంపెనీల్లోని 25 కంపెనీలకు ప్రధాని మోదీ రూ. 16 లక్షల కోట్లు ఇచ్చారు. ఆ డబ్బుతో 25 సార్లు రైతుల రుణాలను మాఫీ చేసే అవకాశం ఉండేది. కానీ ఆ 25 మందికి ఇచ్చేందుకే మోదీ మొగ్గుచూపారు. 90 శాతం దేశ జనాభాకు ఎంతో కొంత మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీ తిరిగి ఇవ్వబోతుంది. దేశ ప్రజలకు న్యాయం చేయాలని మేం నిర్ణయం తీసుకున్నాం. తప్పకుండా ఎంతో కొంత న్యాయం చేసి తీరుతాం. మా మేనిఫెస్టోలో ఆ అంశాన్నే ప్రస్తావించాం. నాకు కులంపై ఆసక్తి లేదు. కానీ న్యాయంపై ఉంది. అన్యాయం జరిగిన 90 శాతం దేశ జనాభాకు న్యాయం చేయాలనే ఆసక్తి ఉంది. వారికి న్యాయం చేయడమే నా జీవిత ధ్యేయం. దేశంలోని 90 శాతం జనాభాకు అన్యాయం జరుగుతుండటాన్ని చూసి తట్టుకోలేకే కులగణన చేయాలని నిర్ణయించాం అన్నారు. నేను 'నాన్ సీరియస్' రాజకీయ నాయకుడినా?' మీడియా రంగంలోనూ ఒక్క ఓబీసీ, దళిత, గిరిజన యాంకర్ కూడా లేరని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా యాజమాన్యాల్లోనూ 90 శాతం దేశ జనాభాకు చెందినవారు దాదాపు లేరని తెలిపారు. 90 శాతం మంది దేశ ప్రజల డబ్బు జీఎస్టీ ఆదాయం రూపంలో కేంద్ర ప్రభుత్వానికి అందుతున్నా కానీ, నిధుల కేటాయింపులో మాత్రం వారే అన్యాయానికి గురవుతున్నారని రాహుల్ చెప్పారు.

# వారసత్వ సంపదనూ వదలరు



మొదటిపేజీ తరువాయి

భావిస్తున్నారు. దానిని వారి పిల్లలకు అందించారు. కానీ భారతీయులు తమ ఆస్తుల్ని పిల్లలకు ఇవ్వడానికి మాత్రం వారు ఇష్టపడట్లేదు'' అని దుయ్యబట్టారు. దీనికిముందు పిట్రోడా మాట్లాడుతూ..''అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం.. ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే.. ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55 శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉంది'' అని అన్నారు. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో హస్తం పార్టీ స్పందించింది. అదంతా ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇచ్చుకుంది.

# మోడీ వరుస పర్యటనలు

- ఈనెల 30, వచ్చే నెల 3, 4 తేదీల్లో రాక
- 30న జహీరాబాద్ పార్లమెంట్ లో సభ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లలో గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. తెలంగాణపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్థానాల్లో గెలవాలని ప్రణాళిక రచించుకుంది. అందులో భాగంగా ఎన్నికల ప్రచారానికి ఈనెల 30న ప్రధాని మోడీ హైదరాబాద్ రానున్నారు. బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న బీజేపీ విశాల జనసభలో మోడీ పాల్గొని ప్రసంగించనున్నారు. అదేరోజు సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ ఎంప్లాయిస్‌తో భేటీ అయ్యే అవకాశముంది. ఈ పర్యటన అనంతరం మే నెల 3, 4తేదీల్లో కూడా మోడీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. 3న వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఒక సభ, భువనగిరి, నల్లగొండ ఎంపీ సెగ్మెంట్లను కలుపుతూ మరో సభలో ఆయన పాల్గొంటారు. 4వ తేదీన మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని నారాయణపేటలో, చేవెళ్ల ఎంపీ నియోజకవర్గంలోని వికారాబాద్‌లో సభలో మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. కాగా, ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు పలుమార్లు తెలంగాణలో పర్యటించిన ప్రధాని.. పలు అభివృద్ధి పనులు, పలు ప్రాజెక్టులు జాతికి అంకితం చేశారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత ఆయన తెలంగాణలో పర్యటించడం ఇదే తొలిసారి.




# నల్గొండలో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు రావు

మొదటిపేజీ తరువాయి

ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయడానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా మంత్రులు ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి ప్రచార రథంపై వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు.

### బిఆర్ఎస్ రెండు ఎంపీ సీట్లు గెలిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా

బీఆర్ఎస్ పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్న మాజీ సీఎం కేసీఆర్, పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం రెండు స్థానాల్లో నైనా గెలవాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రెండు సీట్లు గెలిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. నల్గొండ జిల్లాకి తీరని అన్యాయం గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఏం చెబుదామని మిర్యాలగూడకు వస్తున్నారని ప్రశ్నించారు. హస్తం పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో ఆయన పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ర్యాలీలో మంత్రులు ఉత్తమ్ కుమార్, మాజీ సీఎల్పీ జానారెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో 5 అమలు చేసిందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. తాము రైతు రుణమాఫీ చేస్తే, బీఆర్ఎస్ నాయకులు రాజీనామా చేస్తారా అని సవాలు విసిరారు. నల్గొండలో కాంగ్రెస్కు పోటీ లేదని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని ధీమా వ్యక్తం చేశారు.తిహార్ జైలు నుంచి ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యంలా బయటకి వస్తే దాచి ఇంట్లో పెట్టుకోమని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో 8 నుంచి 10 సీట్లు వస్తాయన్న కేసీఆర్ వ్యాఖ్యలపై కనీసం రెండు సీట్లు గెలిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. పది సంవత్సరాల్లో కేసీఆర్ ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చారని కోమటిరెడ్డి అన్నారు.

# ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూడు లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో ఖమ్మం అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి, కరీంనగర్ అభ్యర్థిగా రాజేందర్ రావు, హైదరాబాద్ అభ్యర్థిగా మహమ్మద్ సమీర్‌లను ప్రకటించింది. ఈమేరకు ఏఐసీసీ తుదిజాబితాను ప్రకటించింది. మరోవైపు త్వరలో జరగబోయే ఖమ్మంనల్గొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు, కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించింది.గత కొన్ని రోజులుగా పైమూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఖరారు సస్పెన్స్‌లో ఉన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం స్థానం నుంచి అభ్యర్థి ఎంపిక, అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఈస్థానం నుంచి హేమాహేమి నాయకులు తమ కుటుంబసభ్యులకు కేటాయించాల్సిందిగా పట్టుబట్టడంతో, టికెట్ ఖరారు ఆలస్యమయ్యింది. చివరకు అభ్యర్థి ఎంపిక, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్ద బెంగళూరులో పంచాయితీ ముగిసింది.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో ఖర్గే సమావేశమయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. మొదట ఇద్దరితో వేర్వేరుగా, తర్వాత ఇద్దరితో కలిపి చర్చించారు. తొలుత ఉప ముఖ్యమంత్రి భట్టి, తన సతీమణికి టికెట్ ఇవ్వాలని కోరగా దానికి ఖర్గే అంగీకరించలేదు.దాంతో మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులకు కాకుండా మరో సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని జిల్లాకు చెందిన రాయల నాగేశ్వర రావు పేరు సూచించినట్లు సమాచారం. కాంగ్రెస్‌లో చేరినప్పుడు తాను సూచించిన వ్యక్తికి లోక్‌సభ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారని ఖర్గేతో పొంగులేటి తేల్చి చెప్పారు. సోదరుడు ప్రసాద రెడ్డికి టికెట్ ఇవ్వాలని పట్టుపట్టినట్లు సమాచారం. పార్టీ నాయకులు రఘురామిరెడ్డి పేరును తెరమీదకు తెచ్చారన్న పొంగులేటి, ఆయనతో బంధుత్వం ఇటీవల కాలంలోనే ఏర్పడిందని చెప్పినట్లు తెలిసింది.తర్వాత ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖర్గేతో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని చెప్పినట్లు తెలిసింది. చివరకు ఖమ్మంనకు రఘురామిరెడ్డిని ఎంపికచేశారు. ఇక కరీంనగర్‌కు వెలిచాల రాజేందర్‌రావు, హైదరాబాద్‌కు షమీవలీ ఉల్లా పేర్లను ప్రకటించారు. మధ్యలో తెరపైకొచ్చిన మండవ వెంకటేశ్వరరావు పేరు పక్కన పెట్టేశారు.

# ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

జిల్లా సెకండ్ ప్లేస్లో నిలిచినట్లు విద్యా శాఖ వెల్లడించింది.

### బాలికలదే పై చేయి

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 4,30,413 మంది రెగ్యులర్, 48,310 మంది ఒకేషనల్ మొత్తంగా 4,78,723 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంటర్ ఫస్టియర్ 2,62,829 మంది విద్యార్థులు అంటే 61.06 శాతం పాస్ అయ్యారు. ఒకేషనల్ ఫస్టియర్ లో 24,432 మంది అంటే 50.57 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 2,87,261 మంది విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ లో పాస్ అయ్యారు. ఉత్తీర్ణత 60.01 శాతం. ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో బాలికలదే పై చేయి. మొత్తం 1,65,190 మంది బాలికలు పాస్ అయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 68.35 కాగా బాలురది 51.50 శాతంగా ఉంది. ఇంటర్ ఫస్టియర్ లో 71.70 శాతంతో రంగారెడ్డి జిల్లా టాప్ లో నిలిచింది. కామారెడ్డి చివరి స్థానంలో ఉంది.

### ఫస్ట్ ఇయర్ రిజల్ట్స్ వివరాలు :

- ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4.78 లక్షల మంది పరీక్షలకు హాజరు
- ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2.87 లక్షల మంది విద్యార్థుల ఉత్తీర్ణత
- ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో 60.01 శాతం ఉత్తీర్ణత
- ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 68.35 శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 51.5 శాతం బాలుర ఉత్తీర్ణత
- ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో ప్రథమ స్థానంలో రంగారెడ్డి జిల్లా
- ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో ద్వితీయ స్థానంలో మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా

### సెకండ్ ఇయర్ రిజల్ట్స్ వివరాలు

- ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5.3 లక్షల మంది పరీక్షలకు హాజరు
- ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 3.22 లక్షల మంది విద్యార్థుల ఉత్తీర్ణత
- ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 64.19 శాతం ఉత్తీర్ణత
- ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో 72.53 శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో 56.1 శాతం బాలురు ఉత్తీర్ణత
- ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ప్రథమస్థానంలో ములుగు జిల్లా
- ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ద్వితీయస్థానంలో మేడ్చల్ జిల్లా

# ఈనెల 30న పది ఫలితాలు

- ఉదయం 11 గంటలకు ముహూర్తం
- విడుదలకు అధికారుల ఏర్పాట్లు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

పదో తరగతి ఫలితాల విడుదలకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ఈనెల 30వ తేదీన రిజల్ట్స్ అనౌన్స్ చేయనున్నట్లు విద్యాశాఖ స్పష్టంచేసింది. ఇందుకు ముహూర్తం సైతం ఫిక్స్ చేశారు. ఈనెల 30న ఉదయం 11 గంటలకు ఫలితాలు ప్రకటించనున్నట్లు స్పష్టంచేశారు. ఫలితాలను విద్యాశాఖ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇదిలా ఉండగా మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరిగాయి. మొత్తం 5,08,385 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 2,676 పరీక్ష కేంద్రాల్లో టెన్త్ ఎగ్జామ్స్ కొనసాగాయి. మూల్యాంకనం పూర్తవడంతో డీకోడింగ్ ప్రక్రియ సైతం చివరి దశకు చేరుకుంది. 30వ తేదీన ఉదయం 11 గంటలకు పది ఫలితాలు విడుదల చేయనున్నారు. మొత్తానికి ఈనెల 30న ఫలితాల విడుదల చేసేందుకు బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# రుణమాఫీ, రైతుభరోసా పెంపు ఎప్పుడు..

- ఎన్నికల హామీలు నెరవేర్చాలి
- హామీ అమలేది అంటే సిఎం దేవుళ్లపై ప్రమాణాలు చేస్తున్నారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే దేవుళ్లపై ప్రమాణాలు చేస్తూ మోసగిస్తున్నారని బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మండిపడ్డారు. ఆగస్టు 15లోపు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ప్రమాణం చేస్తున్న రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రుణమాఫీ ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాకు ఏం చేశారో చెప్పకుండా తనపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. మహబూబ్నగర్లో తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ పాలమూరు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను ఖండించారు.అధికారంలోకి వచ్చి 120 రోజులు గడిచినా రుణమాఫీ, రైతుభరోసా పెంపు, పెన్షన్ల పెంపు, మహిళలకు రూ. 2,500 సహా ఇతర హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్కు ఓట్లు అడిగే హక్కులేదని అన్నారు. మహబూబ్నగర్ ఎంపీ ఎన్నికల్లో తాను గెలిస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోతుందని, ఎలా ఊడిపోతుందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తాను ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఏమీ చేయలేదనడం శుద్ధ అబద్ధమని, ఏం చేశానో తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు.రేవంత్కు తాను సాటి కానప్పుడు తనపై విమర్శలు ఎందుకు చేస్తున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. బీసీల పేరిట రేవంత్ ఇచ్చే హామీలన్నీ బోగస్ ఎన్నికల హామీలని విమర్శించారు. 14 సీట్లు గెలిస్తే కడియం శ్రీహరిని మంత్రిని చేస్తానంటున్న రేవంత్ మొదటి కేబినెట్లోనే ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ముదిరాజుల ఓట్ల కోసం దొంగ హామీలు ఇస్తున్నారని కాంగ్రెస్ 14 సీట్లు గెలిచేది లేదు శ్రీహరిని మంత్రిని చేసేది లేదన్నారు. గొల్ల కురుమలు గొర్రెల కోసం చెల్లించిన డీడీ డబ్బులు వడ్డీతో సహా ముందు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 4 డీఏలు పెండింగ్లో పెట్టిందని కనీసం రెండు డీఏలైనా ఇవ్వాల్సి ఉండేదని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాగానే పీఆర్సీ ఇస్తానన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో, మోడల్ స్కూళ్లలో తక్షణం వార్డెన్లను నియమించాలని కోరారు. పోలీసు కానిస్టేబుళ్లకు రెండు డీఏలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.






# ఓయూ పేరు ప్రఖ్యాతులు దిశ దశల్లో చాటాలి

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ 107వ, వ్యవస్థాపక దినోత్సవాన్ని ( ఫౌండేషన్ డే) బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ఆనందోత్సాహాల మధ్య విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు జరుపుకున్నారు. ఆర్ట్స్ కళాశాలలోని 133 హాల్లో ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ సభకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వాగత ఉపన్యాసం చేస్తూ ఓయూ చరిత్రతో పాటు ఔన్నత్యాన్ని వివరించారు. ఇటీవల కాలంలో ఆర్ట్స్ కళాశాల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు సాధించిన విజయాలు గురించి వివరించి చెప్పారు. విద్య పరిశోధనలో ఆర్ట్స్ కళాశాల ఎలా ముందుకు సాగుతున్నదో ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు వివరించారు. పోటీ పరీక్షల్లో విజేతలైన వారికి పెద్ద ఎత్తున సన్మానించడం, అభినందించడం ఓయూ చరిత్రలోనే ఆర్ట్స్ కళాశాలలో ఇదే మొదటి సారి అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు చెప్పారు.వ్యవస్థాపక దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. వందేళ్ళ పైగా చరిత్ర కలిగిన ఓయూ నూట ఏడవ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్య పరిశోధనలోనే కాకుండా వివిధ ఉద్యమాల్లో ప్రఖ్యాతి పొంది విజయాలు సాధించినటువంటి చరిత్ర ఓయూకు ఉందని వివరించారు. ప్రపంచ దేశాలకు చెందిన యూనివర్సిటీలలో ఓయూ ఒక పేరు సంపాదించి కీర్తి ప్రతిష్టలు పొందుతుండడం ఓయూ విద్యార్థులు, అధ్యాపకులు,ఉద్యోగులకే కాకుండా తెలంగాణ సమాజానికి ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఓయూ కీర్తిని ప్రతిష్టను మరింత ముందుకు తీసుకుపోతూ మరెన్నో విజయాలు సాధించాల్సిన అవసరం ఉందని ఇందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను పంచుకోవాలని ఆయన కోరారు.సమాజ ప్రగతిలో యూనివర్సిటీల పాత్ర ఎంతో ఉందని దాన్ని నెరవేర్చేందుకు తమ వంతు పాత్ర పోషించాలని అధ్యాపకులు, విద్యార్థులకు ఆయన సూచించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి సివిల్స్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఎన్నో ఉద్యోగాలు సాధించిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులను రిజిస్ట్రార్ అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు వివిధ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ల కృషి కూడా విద్యార్థుల విజయాలలో ఉన్నదని గుర్తు చేశారు.గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ సంస్థానం ఏడో నిజాం మనమడు నవాబ్ మీర్ నజఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ.తన తాత నిర్మించిన ఓయు మొక్క నుంచి వృక్షంగా ఎదిగిందని, ఎంతోమంది విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలబెట్టిందని చెప్పారు. నిరంతరంగా ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించడం తనకెంతో గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఓయూ పునర్నిర్మాణ అవసరాన్ని గురించి చెప్పారు. మధ్యప్రదేశ్ మాజీడిజిపి ( ఐపీఎస్) మరియ కుమార్ మాట్లాడుతూ. ఓయుకు రావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఓయూ విద్యార్థుల విజయాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయన్నారు. నేటి సాంకేతిక యుగంలో సామాజిక , మానవ శాస్త్రాల ఆవశ్యకత గురించి చెప్పారు.ఓఎస్డీ ప్రో. బి. రెడ్యానాయక్ మాట్లాడుతూ .వివిధ పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు ఓయూ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్ కమిటీ చైర్మన్ ప్రొ. సి.కాసిం మాట్లాడుతూ. ఓయూ వ్యవస్థాపక దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యతను, ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బీనవేణి రామ్ షఫర్డ్, ఫౌండేషన్ డే కన్వీనర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు వివిధ డిపార్ట్మెంట్ల హెడ్స్ బి ఓ ఎస్ చైర్మన్ ,ప్రొఫెసర్స్ విద్యార్థులు పాల్గొన్నారు వివిధ పోటీ పరీక్షల్లో విజేతలైన 200 మంది ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల కు సర్టిఫికెట్ అందించడం తోపాటు మెమెంటో, శాలువాతో వారిని సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల నిర్మాణ సమయంలో ఆర్కిటెక్ట్ గా వ్యవహరించిన బెల్జియం దేశానికి చెందిన ఎర్నస్ట్ జాస్పర్ చిత్రపటాన్ని 133 హాల్ లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ తో పాటు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావులు ఆవిష్కరించారు.

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా

- అమరవీరుల స్తూపం వద్ద చర్చకు సిద్ధమా?
- హామీలు అమలు చేస్తానని ప్రమాణం చేయండి
- హామీని నిలబెట్టుకుంటే నేను పదవికి రాజీనామా చేస్తా
- మళ్లీ బై పోల్ లో కూడా పోటీ చేయను
- మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రుణమాఫీ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అన్ని గ్యారంటీలతో పాటు రుణమాఫీ హామీని ఆగస్టు 15లోపు నెరవేరుస్తానని సీఎం ప్రమాణం చేయాలని ఆయన సవాల్ విసిరారు. సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు.

“సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నా. ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. శుక్రవారం అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు నేను వస్తా. సీఎం రేవంత్ కూడా అక్కడికి వచ్చి ఆగస్టు 15లోపు రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేస్తానని ప్రమాణం చేయాలి. హామీని నిలబెట్టుకుంటే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ ఉప ఎన్నికలోనూ పోటీ చేయను. మాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా?

నాకు పదవి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యం. ఆరు గ్యారంటీలను డిసెంబర్ 9న అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ మాట తప్పింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే పార్టీ రద్దు చేసుకుంటారా అని తొండి మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చి 120 రోజులైంది.. మీ గ్యారంటీలు ఏమయ్యాయి?మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2500, రైతులకు రూ.15,000, నిరుద్యోగులకు భృతి ఎందుకు ఇవ్వలేదు?భారాస అంటే కాంగ్రెస్‌కు ఎందుకంత భయం?” అని హరీశ్‌రావు ప్రశ్నించారు.



# కుల, మతోన్మాదులను కూకటివేళ్ళతో పెకిలిద్దాం

- కుల్కచర్ల కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ లో రంజిత్ రెడ్డి
- ఎన్నికల రణంలో గెలిచిన వెంటనే రుణమాఫీ

**విశాలభారతి,హైదరాబాద్:**

రంగారెడ్డి జిల్లాతో పాటు యావత్ తెలంగాణవ్యాప్తంగా కుల, మతోన్మాదులను కూకటివేళ్ళతో పెకిలించాల్సిన ఆవశ్యకత ఉందని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ చేవెళ్ళ ప్రాంతం కుల, మత సామరస్యతకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ఇక్కడి మనుషులంతా సమానత్వ భావనతో జీవిస్తారని అన్నారు. బుధవారం పరిగి అసెంబ్లీ నియోజకవర్గం కుల్కచర్ల మండలంలో స్థానిక ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు టీ రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల రణంలో గెలిచిన వెంటనే రుణమాఫీ, రేవంతన్న నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని హామీనిచ్చారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్న విష ప్రచారం నమ్మొద్దని రంజిత్ రెడ్డి హితవుపలికారు. ఆ పార్టీ మోసపూరితమైన పట్టించుకోవద్దని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన మూడు నెలల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నాకు పెద్ద ఎత్తున ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# మెదక్ ప్రజల కుటుంబ సభ్యుడిగా ఉంటా

- ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తా
- ప్రజలకూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా
- మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, వెంకట్రామ్ రెడ్డి బుధవారం ఉదయం నంగునూర్ మండలం, కొనాయి పల్లి వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాలను కొనాయిపల్లి ఆలయంలో పెట్టీ ప్రత్యేక పూజలు చేశామని, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ ప్రజల కుటుంబ సభ్యుడిగా ఉంటానని, ప్రజల సేవకు అంకితం అవుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీలు అమలు చేస్తానని, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్న దేవుడిపై సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్న.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. రూ. 100 కోట్లతో ఫంక్షన్ హాల్, పేదలకు విద్య అందిస్తామన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా ఘనవిజయం సాధిస్తానని వెంకట్రామ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కలెక్టర్‌గా పనిచేసే అవకాశం తనకు రావడం అదృష్టమని వెంకట్రామ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే తాను మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. కలెక్టర్‌గా మెదక్ ఉమ్మడి ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, ఇకపై రాజకీయాల్లోనూ పేదలకు సేవ చేస్తానని వెంకట్రామ్ రెడ్డి ప్రకటించారు.

# ముస్లింలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కాంగ్రెస్ కోరుతోంది

- దేవుడి పేరుతో రేవంత్ రాజకీయం
- ప్రజలు ఆయన మాటలు నమ్మరు
- రోహింగ్యాలతో ఓటు బ్యాంకు పెంచుకోవాలనుకున్నారు
- బీఆర్ఎస్ పని ఖతం
- ఆ పార్టీని ఓఎల్ఎక్స్ లో పెట్టినా కొనేవాళ్ళు లేరు
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ముస్లింలను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ కోరుతోందని, మత మార్పిడి తర్వాత ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఘాటు విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్.. అభద్రతా భావంతో ప్రజలను అయోమయానికి గురిచేస్తోందని ఆయన ఫైరయ్యారు. దేవుడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందని ప్రచారం చేస్తున్నారని, కానీ రుణమాఫీ చేస్తానని దేవుడిపై ప్రమాణం చేస్తున్నదెవరని లక్ష్మణ్ ప్రశ్నించారు. మోడీ నాయకత్వాన్ని ప్రపంచం మొత్తం కోరుకుంటోందని, మసి పూసి మారేడు కాయ చేయాలనే రేవంత్ రెడ్డి మాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఆయన ఫైరయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వల్ల కాంగ్రెస్ అధికారం చేపట్టిందని ఆయన ధ్వజమెత్తారు. మజ్లిస్ ని పెంచి పోషించిన పార్టీ కాంగ్రెస్ అని ఫైరయ్యారు. అలాంటి కాంగ్రెస్ నేడు లౌకికవాదం అంటూ మాట్లాడుతోందని మండిపడ్డారు. సీఏఏను ముస్లింలకు వ్యతిరేకం అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఎవరు మతతత్వ రాజకీయాలు చేస్తున్నారనేది ప్రజలు అర్థం చేసుకోవాలని లక్ష్మణ్ కోరారు. ఓటు బ్యాంక్ కోసం కాంగ్రెస్ ముస్లిం రిజర్వేషన్ కల్పించిందని, దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి జాతీయ వాదులను టార్గెట్ గా చేసిందని ఆయన ధ్వజమెత్తారు. రోహింగ్యాలకు మజ్లిస్ స్థావరాల్లో నివాసం ఏర్పాటు చేసి వారికి ఆధార్ కార్డులు కూడా ఇప్పించారని పేర్కొన్నారు. వారితో ఓటు బ్యాంక్ పెంచుకోవాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారంపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లక్ష్మణ్ సూచించారు. విభజించి పాలించే విధానాలు కాంగ్రెస్ ఎంచుకుందన్నారు. సికింద్రాబాద్ లో ఎవరు గెలిస్తే వారే దేశంలో అధికారంలోకి వస్తారని మాట్లాడుతున్నారని, అక్కడ గెలిచేది బీజేపీయేనని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఇకపోతే తెలంగాణలో బీఆర్ఎస్ పని ఖతమైందని, ఆ పార్టీని ఓఎల్ఎక్స్ లో సేల్ కు పెట్టినా కొనేవారు లేరని లక్ష్మణ్ చురకలంటించారు.





భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. భువనగిరి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జెండగే తన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమేల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఉన్నారు



# విశాల భారతి కథనానికి స్పందన


దోమల బెడద నుండి కాపాడండి

**ఆర్మూర్, విశాల భారతి** దోమల బెడద నుండి కాపాడండి అనే కథనానికి అధికారులు స్పందించారు. నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో బుధవారం ఏపీవో కిరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రోజా లు వార్డులో ఉన్న డ్రైనేజీ స్థలాన్ని పరిశీలించారు. కచ్చా డ్రైనేజ్ నిర్మించి నీరు నిల్వ ఉండకుండా చూస్తామని అన్నారు. లోకసభ ఎన్నికలు ముగిసిన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాయాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో కామధేను కళాశాల విజయ డంకా

**సిరికొండ, విశాల భారతి** కామదేను కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ మెరుగైన ఫలితాలు సాధించారు. సిరికొండ మండల కేంద్రంలోని కామదేను కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో జే. సవినా 455 (470 )మార్కులకు గాను, జె.అక్షయ 451 (470), బి గోదావరి 449(470), కె. జ్యోత్స్న 447(470), పి. అశ్విత 444(470), టి. విజయ 437 (470), బైపీసీ విభాగంలో ఆర్. రాని 403(440), డి. నికిత 402(440), ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో బి. వరుణ్ తేజ్ 918 (1000), బైపీసీ విభాగంలో ఆర్. నికిత 869(1000), సి ఈ సి విభాగంలో యం. వైష్ణవి 888(1000), మార్కులు సాధించి విజయ డంకా మోగించారాని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కామాదేను కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు.. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో 91 శాతం ఉత్తీర్ణత సాధించారాని వారు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులను సన్మానించిన వారికీ శుభాకాంక్షలు.. ఈ విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, మధు సుధన్, పాల్గొన్నారు.



# కామ్రేడ్ ములుగు రాజేందర్ స్మారక స్థూపం నిర్మాణం పనులు ప్రారంభం

**సిరికొండ, విశాల భారతి** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆర్మూర్ డివిజన్ నాయకులు రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ములుగు రాజేందర్ స్మారక స్తూపం నిర్మాణ పనులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా ఆర్మూర్ డివిజన్ నాయకులు బుధవారం ప్రారంభించారు. ఎం. లింబాద్రి ముగ్గు పోయగా, ఆర్. దామోదర్ మట్టిత్రవ్వి నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పార్టీ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్ మాట్లాడుతు.. కామ్రేడ్ రాజేందర్ సిరికొండ మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా రైతంగా పోరాటల్లో చురుకైన పాత్ర పోశించారని, మండలంలో సిరికొండ, రావుట్ల, గడ్కోల్, తూంపల్లి లాంటి గ్రామాల్లో భూపోరాటాలు చేపట్టిన దానిలో అయన కృషి చిరస్మరణీయం అన్నారు. విప్లవోద్యమంలో నిర్మాణంలో పట్టుదలతో పనిచేసిన అధర్ష కమ్యూనిస్ట్ నాయకుడని,ఆయన స్మారక చిహ్నం (స్తూపం) నిర్మాణం తలపెట్టడం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ విప్లవ కర్తవ్యాలను ముందుకు తిసుకొని పోవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్) నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్ (ఏఐపికేఎంఎస్) జిల్లా నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 12 ఛాంపియన్ విజేతగా సత్యశోధక్ పాఠశాల

**సిరికొండ, విశాల భారతి** ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానం హైదరాబాదులో గత రెండు రోజులుగా (23, 24 మంగళ, బుధవారం ) జరిగిన హైదరాబాద్ రీజినల్ (తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు కలిపి ) మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం. యల్. బి ) అండర్ 12 ఛాంపియన్ పోటీలలో సత్య శోధక్ పాఠశాల జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. నిజామాబాద్ లో జరిగిన రౌండ్1 మేజర్ లీగ్ బేస్ బాల్ కప్ ఎంపిక పోటీలలో సత్యశోధక్ పాఠశాల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి హైదరాబాద్ రిజియాన్ స్థాయికి ఎపికవ్వడం జరిగిందని,రీజినల్ స్థాయిలో లిగ్ దశలో సత్యశోధక్ పాఠశాల జట్టుతో పాటు 8 జట్లు పాల్గొన్నాయని,హైదరాబాద్ రిజియాన్ విజేతగా నిలిచిన జట్టుకు మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం ఎల్ బి) కప్ ఇండియా ఇన్చార్జ్ అమెరికాకు చెందిన డేవిడ్ పాలేస్, ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ చేతుల మీదుగా ట్రోఫీ మెమొంటోని అందించి అభినందించారు. హైదరాబాద్ రిజియాన్ స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల జట్టులో పాఠశాలకు చెందిన పి.హేమంత్, డి.శ్రీకాంత్, కె.హర్షవర్ధన్, జి.విశాల్ డి.అన్వేష్, బి. తిరుపతి, యస్ . స్నేహిత్, కే . శ్రీకాంత్,బి.సాత్విక్, జి.ప్రతీప్, బి హర్షిత్, కె. అజయ్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు దండు అనిల్, బాదావత్ సంతోష్ లు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించారు. హైదరాబాద్ రీజినల్ లీగ్ బేస్ బాల్ అండర్ 12 విభాగంలో సత్యశోధక్ పాఠశాల జట్టు ఛాంపియన్ గా నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం పరిచారు. ఈ విజయం పట్ల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్చంట్ గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్ పాల్గొన్నారు.






# ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట

■ **భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు..**

**కోహెడ, విశాల భారతి:**మండలంలోని వరుకొలు గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్టను గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని సంపత్ గౌడ్, ఉపాధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు, ఆలయంలో హోమ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మ వారిని వేడుకున్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ 25న ఐదు గ్రామాల జోగేత్తుట, 26న జోగు తిరుగుట, 28న పుట్టకు దాని పోసుట, సాయంత్రం పోచమ్మ తల్లికి బోనాలు, 29న ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పెద్ద పట్నం,30న ఎల్లమ్మతల్లికి బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. వరుకోలు గౌడ సంఘంలో 120మంది సభ్యులము ఐక్యతతో అతి తక్కువ సమయంలో ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణంలో విరాళాలు అందించి భాగస్వామ్యమైన భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని సంపత్, ఉపాధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్, మద్ది శ్రీను, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**వనపర్తి విశాల భారతి::** తూనికలు, కొలతల శాఖ పరమైన నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ అధికారి డి సత్యనారాయణ హెచ్చరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణలో విచ్చలవిడిగా అధిక రేట్లతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణలు రావడంతో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని యు . ఆర్ లిక్కర్ మార్ట్, మిత్ర వైన్స్, బి వి కే వైన్స్, బాలాజీ వైన్స్ లో తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించి, కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.



# కార్పోరేట్ కాలేజీలకు ధీటుగా.. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**భీమదేవరపల్లి విశాల భారతి** ఇంటర్ ఫలితాల్లో మండలంలోని ముల్కనూర్ తెలంగాణ స్టేట్ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కార్పొరేట్ , ప్రైవేటు కళాశాలలను మించిన ఫలితాలను సాధించి ఔరా అనిపించారు. ప్రథమ సంవత్సరంలో బైపిసిలో పులి పూజిత 400 మార్కులకు 431, పి పూజ 416, ఎంపిసిలో 470కి 451 కె.మైత్రి, 442 బండి అఖిత మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శ్రీలేఖ 960 మార్కులు సాధించగా బైపీసీలో 955 మార్కులు యండి.అతియ మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. కేజీబీవీ బాలికల కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు స్వాతి 449, శ్రీజ 432, బైపీసీ సౌజన్య 423, నవ్య 413, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ లో శ్రీవల్లి964, కావ్య 933, ఉషారాణి 933, బైపిసి కీర్తన 948, శ్రీజ 916, ప్రథమ ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు.




# ఫలితాల్లో 'జాగృతి ' విద్యార్థుల ప్రభంజనం

**వనపర్తి విశాల భారతి:** నిన్న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జాగృతి విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాటు ఉమ్మడి జిల్లా ర్యాంకులు సాధించి విద్యా కుసుమాలుగా నిలిచారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ లో జాగృతి విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు ప్రతిభను ఘనపరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో మేఘన 470/467, భవ్య 470/467, చరిత 470/467 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో ర్యాంక్ సాధించారు. వారితోపాటు ప్రవళిక 465, హరికృష్ణ464, శ్వేత463, కృష్ణ463, భవ్య శ్రీ నర్మదా, వీరేంద్ర చారి, జ్ఞానేశ్వరి 462 మార్కులు సాధించారు. బైపిసి గ్రూప్ లో లక్ష్మి 434, శిల్ప 431, జ్ఞానేశ్వరి430 మార్కులు సాధించారు. సీఈసీ గ్రూప్ లో సుమంత్ 462, సూర్య458, ఉమ్మడి జిల్లాలో టాపర్లుగా నిలిచారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూప్ లో నికిత991, ఎంపీసీ గ్రూపులో అంజలి 988, సానియా ఖాన్987, అక్షిత987, మానస985, రాహుల్984, సిఈసీ గ్రూపులో మేఘన 931 రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరవేసిన జాగృతి కళాశాల విద్యా కుసుమాలను జాగృతి కళాశాల యజమాన్యం శాలువాతో, పూల బొకేతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాగృతి కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్, కళాశాల యాజమాన్యం శ్యామ్, సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# నామినేషన్ దాఖలు చేసిన అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి విశాల భారతి** హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం తన ముఖ్య అనుచరులతో కరీంనగర్ కలెక్టరేట్ లో అదీష్టానం సూచనల మేరకు తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పమేలా సత్పత్తి కి అందించారు. ఈ సందర్భంగా తన అనుచరులు మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ నియోజకవర్గం టికెట్ ఆశించిన ప్రవీణ్ రెడ్డికి టికెట్ దక్కక పోవటంతో అదిష్టాన పెద్దల ఆదేశాల మేరకు అప్పుడు పోటీ నుండి తప్పుకోవటం జరిగినది. ఆ సమయంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తాం అని హామి మేరకే నామినేషన్ దాఖలు చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుకనూరు మాజీ సర్పంచ్ మంగ రాంచంద్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మా రెడ్డి, బొజ్జ పూరి అశోక్ ముఖర్జీ, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, చీకట్ల రాజయ్య, జోగి రెడ్డి, జిమ్మల భీం రెడ్డి, గూడ యాదగిరి, కర్ర రవిందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికుల నిరసన

■ **వేతనాలు చెల్లించకపోతే సమ్మె తప్పదు**

**వనపర్తి విశాల భారతి:**వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మె తప్పదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి అన్నారు. బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పారిశుధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భోజనం సమయంలో ఆస్పత్రి ఎదుట కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం రాష్ట్ర రంగారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. కార్మికులకు సకాలంలో వేతనాలు అందించడంలో అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. వేతనాలు రాని కారణంగా కార్మికులకు నెలవారి ఇంటి అద్దెలు పొదుపు సంఘాల అప్పులు ఈఎంఐ లు చెల్లించలేక అగౌరవ పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు వారం పది రోజుల్లో వేతనాలు అందించే విధంగా చర్యలు చేసుకుంటామని కార్మికులకు హామీ ఇచ్చారు. అనంతరం 138వ మే డే ఉత్సవాల వాల్ పోస్టర్ ప్రచార సామగ్రిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై.రంగయ్య, ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు జి.శ్రీను, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# స్కాలర్స్ విద్యాసంస్థల్లో మెరిసిన విద్య కుసుమాలు

**వనపర్తి విశాల భారతి:**ఇంటర్మీడియట్ ఫలితాలను రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య మండలి కార్యదర్శి శృతి ఓజా బుధవారం 11 గంటలకు ఫలితాలను వెల్లడించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ విద్యాసంస్థల్లో మొదటి, ద్వితీయ సంవత్సరంలో నిర్వహించే పరీక్ష ఫలితాలలో అన్ని గ్రూపుల్లోని రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం జరిగింది. మొదటి సంవత్సరంలోని బైపిసి గ్రూపులో యశశ్రీ 438 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఆమెతోపాటుగా బైపీసీలో స్రవంతి 437, సుమయ్య నజినిస్ 437, స్టేట్ సెకండ్ ర్యాంక్, షాహిస్తా తహినియత్ 435 స , బి శిరీష 436 స్టేట్ థర్డ్ ర్యాంక్, హన్సిక435 , సైబా సుబ్రిన్ 435, బి శిరీష 435 స్టేట్ ఫోర్త్ ర్యాంక్, ఇందు 434 స్టేట్ ఫిఫ్త్ ర్యాంక్ లు సాధించారు, అలాగే ఎంపీసీ గ్రూపులో అభినయ కృష్ణ 465, డి రాజు 465, సోనీ 464, నర్మదా 462, తనుజా 462, భవాని 458, జాహ్నవి 457, హర్షిత్ 457 ఎంపీసీలో మార్కులు సాధించారు. సీఈసీ గ్రూపులో చందు 463, హర్షిత 458 మార్కులు సాధించారు. వీరందరూ మొదటి సంవత్సరంలోని స్టేట్ ర్యాంకులతోపాటు డిస్టిక్ ర్యాంకులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలోని ఫలితాలు ఎంపీసీ ఫలితాలలో ప్రశాంతి 988, అనుశ్రీ 983, బైపీసీ ఫలితాల్లో కౌసర్ 984, సుమయనుర్ 982, అరుణ 981, సీఈసీ ఫలితాలలో వర్ష 925, అయేషారూబిన్ 904, ఎంఈసీ గ్రూపులో శశి 905 ఫలితాలు సాధించి స్కాలర్స్ విద్యాసంస్థలకు మంచి పేరు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన విద్యార్థులను యాజమాన్యం శాలువాలతో, పూల బొకేతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, మధుసూదన్ గుప్తా, కళాశాల డైరెక్టర్లు డాక్టర్ పి. జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాద్, నాగేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**ధర్పల్లి, విశాల భారతి** బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల ధర్పల్లి విద్యార్థులు ద్వితీయ సంవత్సరం నందు 93%, ప్రథమ సంవత్సరంలో 89% ఫలితాలను పొందడంతో పాటు అన్ని గ్రూపులలో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారు.

ఫలితాల వివరాలు ఇలా ఉన్నాయి.. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నందు నాయిడి రచన 945/1000 సాధించి మండల ప్రథమంగా నిలిచింది. ద్వితీయ సంవత్సరం బైపిసిలో కేటి.రాజశ్రీ 980/1000 మార్కులు పొంది మండల ప్రథమ సాధించింది. కే. శ్రీజ, నామ చందన ఇద్దరూ 966/1000 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానం పొందారు. ప్రథమ సంవత్సరం ఫలితాలు ఇలా ఉన్నాయి.. ఎంపీసీలో బి. ఆర్తి 460/470 మార్కులు సాధించి మండల ప్రథమంగాను, ఎం. ప్రవళిక, డి.కీర్తన ఇద్దరూ 452/470 మార్కులు పొంది ఇద్దరూ ద్వితీయ స్థానం సాధించారు. అలాగే బైపిసి ప్రథమ సంవత్సరంలో ఎడ్ల. సంజన 435/440మార్కులు సాధించి మండల ప్రథమంగా కే.కీర్తన 431/440 మార్కులు పొంది ద్వితీయ స్థానంలో నిల్చున్నారు. అలాగే సీఈసీ ప్రథమ సంవత్సరంలో ఎం. నవీన్ 422/500 సాధించి మండల ప్రథమంగా నిలిచాడు. సీఈసీ సెకండియర్ నందు 779/1000 మార్కులు సాధించి కే మాధురి కళాశాల ప్రథమంగా నిలిచింది. ఇంత మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అధ్యాపకులు, పిటిఏ సభ్యులు అభినందనలు తెలియజేశారు.



# ప్రాథమిక వైద్య కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై ఆరా

**వనపర్తి విశాల భారతి:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని వసతులతో పాటు, అనారోగ్యాన్ని బారిన పడిన ప్రతి పేషంట్ ను గౌరవప్రదంగా సేవలందించాలని సూచించారు. అలాగే జాతీయ నిర్వహణ కార్యక్రమాలు, రెట్టింపుగా ఆరోగ్య సేవలు, వేసవిలో వడదెబ్బలను నివారించి, తగు జాగ్రత్త చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉప వైద్యాధికారి, పి.హెచ్.సి వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ నాగులపల్లి భూదేవి కిషన్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లచ్చల గంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి నుంచి ఓట్ల స్లిప్పుల పంపిణీ

**వనపర్తి విశాల భారతి::** మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈనెల 25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ వెల్లడించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ ప్రతినిధులతో ఓటర్ స్లిప్ ల పంపిణీ గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...ఏప్రిల్ 25 నుంచి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ జరగుతుందని, ఇందుకు అందరూ సహకరించాలని తెలిపారు. వారం రోజుల పాటు బీ. ఎల్. వో ల ద్వారా స్లిప్పుల పంపిణీ ప్రక్రియ చేయనున్నట్లు వెల్లడించారు. ఓటర్ స్లిపుల పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తామన్నారు. ఎన్నికల్లో అందరూ నియమ, నిబంధనలు పాటించి సహకరించాలని తెలియజేసారు. ఈ సమావేశంలో ఆర్.డీ. ఓ పద్మావతి, ఫిషరీస్ అధికారి ముత్యాలప్ప, బీజేపీ ప్రతినిధి ప్రవీణ్, బీ ఆర్ ఎస్ ప్రతినిధి జమీల్, కాంగ్రెస్ ప్రతినిధి వేణ చారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరనున్న మాజీ సర్పంచ్

- బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి

**రామన్నపేట, విశాలభారతి**: మండలం బాచ్చుప్పల తొలి గ్రామ పంచాయితీ తాజా మాజీ సర్పంచ్ బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విధంగా గురువారం నాడు తన అనుచరులతో కలిసి రామన్నపేటలో ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం సమక్షంలో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**సైదాపూర్, విశాల భారతి:** బుధవారం రిలీజ్ అయిన ఫలితాలలో సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 43 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంటే 65.11శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో Bipc నుండి సల్మా 849 మార్కులతో ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్ గా నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 47 మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంటే 40శాతం మంది విద్యార్తులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో CEC నుండి గుంటి వైష్ణవి 432/500మార్కులు సాధించి ప్రథమ సంవత్సరంలో టాపరుగా నిలిచింది. పై విధంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సత్య నారాఆంజనేయ

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనల వెల్లువ

- ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

**వనపర్తి విశాల భారతి::** మొదటి, ద్వితీయ విద్యా సంవత్సరంలో ఇష్టంతో చదివి, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత ఫలితాలలో ప్రతిభ వెల్లడైందని ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి అన్నారు. నిన్న ఇంటర్మీడియట్ ఫలితాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన మనసు పూర్తిగా అభినందించారు. తల్లిదండ్రులు మొదటి గురువు అయితే, మనల్ని విద్యార్థి దశల నుంచి ఉన్నత శిఖరాలను అవరోధించడం కోసం శ్రమించి విద్యాబుద్ధులు నేర్పించి మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే గురువుల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. విద్యార్థులు సత్తాను చాటి తల్లిదండ్రులకు, గురువులకు, చదివిన పాఠశాలలకు, తన ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.








# మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నీలం మధు

- నామినేషన్ కు ముందు సర్వ మత ప్రార్థనలు
- కార్యక్రమానికి హాజరైన మైనంపల్లి, మదన్ రెడ్డి
- భారీ మెజార్టీతో గెలువబోతున్న నీలం మధు
- మైనంపల్లి హన్మంత్ రావు

**పటాన్ చెరు(మెదక్)విశాలభారతి** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బుధవారం నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు.
నామినేషన్ కోసం మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్ రావు, ఆవుల రాజీ రెడ్డి, మదన్ రెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసినితో కలిసి మెదక్ పట్టణానికి చేరుకున్నారు. అనంతరం వారితో కలిసి సర్వ మత ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. మెదక్ కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ కు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు.
నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మైనంపల్లి హన్మంత్ రావు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా నీలం మధు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని ధీమా వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహించిన మహానేత స్వర్గీయ ఇందిర గాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. గత 25 ఏండ్లుగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టులు ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. రెండు పార్టీల మోసాన్ని గ్రహించిన మెదక్ ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ఉన్నారని చెప్పారు. ఇందుకు తర్కాణంగా రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ ను ఉదహరించారు.

**అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో ఎంపీగా గెలుస్తా..**
**- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయని, జరగబోయే ఎన్నికల్లో మెదక్ ఎంపీగా గెలుపు తనదేనని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. సర్వ మతాలకు వారి నమ్మకాలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తర్కాణంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతందని తెలిపారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు స్థానం నుంచి బీసీ బిడ్డనైనా తనకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. మెదక్ పార్లమెంటు ఓటర్లంతా పెద్ద మనసు చేసుకుని మీ ఇంటి బిడ్డనైనా తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుహాసిని, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ చైర్మన్ సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**వనపర్తి విశాల భారతి:::** లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఇంటికి పద్ధతిగా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటరు స్లిప్) అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలట్ సహా పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఇంటికి పద్ధతిగా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటరు స్లిప్) అందజేయాలని ఆదేశించారు. ఓటరు స్లిప్స్ పంపిణీ పూర్తయిన తర్వాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దార్లను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఓటరు స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని, లేదంటే కఠిన




చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు సరిపడా సిబ్బంది ఉన్నారని నిర్ధారించుకుని, ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తి చేసి సిద్ధం చేయాలని సూచించారు. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, ఆర్డీవో పద్మావతి, ఇతర నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో చిట్యాల విద్యార్థుల రికార్డు

**చిట్యాల, విశాలభారతి:** ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో చిట్యాల మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమమైన స్థానాలను సాధించి రికార్డు సృష్టించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రాష్ట్రస్థాయిలో వరుసగా 2,3,4,5, ర్యాంకులను సాధించి మండలానికి ఆదర్శంగా నిలిచారు మండలంలోని నేరడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న మిర్యాల శ్రీనిధి ఇరగదిండ్ల మాన్యత హైదరాబాదులోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన నేరడ కు చెందిన వరికుప్పల శివ గణేష్ చౌటుప్పల్ లోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన వెలిమినేడు కు చెందిన కొత్త శ్రీజన్ రాష్ట్రస్థాయి రెండు నుండి ఐదు వరుస ర్యాంకులను సాధించి మండల ఖ్యాతిని నిలబెట్టారు బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలానికి చెందిన మిర్యాల శ్రీనిధి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు వరికుప్పల శివ గణేష్ మూడవ ర్యాంకు సీజన్ గౌడ్ నాలుగో ర్యాంకు ఇరగదీనుల మాన్యత ఐదవ ర్యాంకు సాధించారు ఇంటర్ ప్రోమో సంవత్సరం శ్రీనిధి హైదరాబాదులోని విఐఐటి జేఈఈ కాలేజీలో శివ గణేష్ హైదరాబాదులోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ సీజన్ గౌడ్ హయత్ నగర్ లోని శ్రీ వశిష్ట కాలేజ్ మాన్యత సూర్యాపేటలో శ్లోకా



కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నారు శ్రీనిధి శివ గణేష్ మాన్యతలు మీరు ముగ్గురు గతంలో ఆరవ తరగతి వరకు ఠాగూర్ విద్యాలయంలో విద్యనిరసించారు తదనంతరం పై చదువులు నేరడ జిల్లా పరిషత్ పాఠశాల విద్యను అభ్యసించడం జరిగింది. నేరడ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్.ఎం రామ్మోహన్ ఠాగూర్ విద్యాలయం హెచ్.ఎం పెద్ది నరేందర్ పలువురు అభినందించారు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచిర్యాంకులు సంపాదించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు మిర్యాల జనార్ధన్, వరికుప్పల నరసింహ, ఇరగదిండ్ల లింగస్వామి, కొత్త మల్లేష్ ఆనందం వ్యక్తం చేశారు.



# నేటి నుంచి ఓట్ల స్లిప్పుల పంపిణీ

**వనపర్తి విశాల భారతి::** మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈనెల 25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ వెల్లడించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ ప్రతినిధులతో ఓటర్ స్లిప్ ల పంపిణీ గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...ఏప్రిల్ 25 నుంచి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ జరగుతుందని, ఇందుకు అందరూ సహకరించాలని తెలిపారు. వారం రోజుల పాటు బీ. ఎల్. వో ల ద్వారా స్లిప్పుల పంపిణీ ప్రక్రియ చేయనున్నట్లు వెల్లడించారు. ఓటర్ స్లిపుల పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తామన్నారు. ఎన్నికల్లో అందరూ నియమ, నిబంధనలు పాటించి సహకరించాలని తెలియజేసారు. ఈ సమావేశంలో ఆర్.డీ. ఓ పద్మావతి, ఫిషరీస్ అధికారి ముత్యాలప్ప, బీజేపీ ప్రతినిధి ప్రవీణ్, బీ ఆర్ ఎస్ ప్రతినిధి జమీల్, కాంగ్రెస్ ప్రతినిధి వేణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇమాంపేట ఆదర్శ పాఠశాలకు కార్పొరేట్ స్థాయి ఫలితాలు

- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్

**సూర్యాపేట, విశాలభారతి:** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ బుధవారం వెలువరించిన ఫలితాలలో సూర్యాపేట మండలం ఇమాంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. అన్ని గ్రూపులకు అనగా ఎంపీసీ, బైపీసీ, మరియు సిఇసి, సంబంధించిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో ఫలితాన్ని సాధించడం విశేషం. నేటి ఇంటర్మీడియట్ ఫలితాలలోనే కాకుండా గతంలో ప్రకటించిన ఐఐటి, జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ లలో కూడా మంచి ఫలితాలను సాధించడం పట్ల ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయి లను అభినందించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. శీలం మధుమతి (బైపిసి) 957 మార్కులు, మట్టిపల్లి శృతి ఎంపీసీ 952 మార్కులు, మెంతబోయిన హర్షిత బైపిసి 946 మార్కులు, గుండెబోయిన విష్ణు ఎంపీసీ 944 మార్కులు, గుగులోతు బిందు ఎంపీసీ 933 మార్కులు, మహమ్మద్ సదా బేగం



సిఇసి 928 మార్కులు, ఆంగోతు దివ్య బైపిసి 925 మార్కులు, మట్టిపల్లి తేజస్వి బైపిసి 915 మార్కులు, హుడావత్ వైష్ణవి బైపిసి 905 మార్కులు, బొల్లం దీప్తి ఎంపీసీ 899 మార్కులు, బాదావత్ అరుణ ఎంపీసీ 878 మార్కులు, మారోజు ఉపేంద్ర చారి సిఇసి 877 మార్కులు, ఇటిక్యాల నందిని సిసి 812 మార్కులు సాధించినట్లు తెలిపారు.

# పట్టపగలు ఇంట్లో చోరీ

**నూతనకల్, విశాలభారతి:** పట్టపగలే కిటికీలు పగలగొట్టి ఇంట్లో దొంగతనం చేసిన ఘటన ఎర్ర పహాడ్ గ్రామంలో జరిగింది. బాధితులు అనంతుల మహేష్ తెలిపిన ప్రకారం అతను,తన భార్య సుమారుగా మధ్యాహ్నం 12 :30 గంటలకు వ్యవసాయం భూమి దగ్గరికి వెళ్లి పనులు ముగించుకొని 03:30 గంటలకు తిరిగి వచ్చి చూసేసరికల్లా ఇంటి కిటికీ నుండి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి బీరువాలో, ఉన్న లక్ష రూపాయల నగదు నాలుగున్నర తులాల బంగారుహారం దొంగలించిరు. బాధితుడు అనంతుల మహేష్ నూతనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా , తుంగతుర్తి సిఐ , ఎస్సై జులూరి సైదులు వెళ్లి నేర స్థలాన్ని పరిశీలించి, ఫింగర్ ప్రింట్స్ వారిని పిలిపించి ఫింగర్ ప్రింట్స్ సేకరించరు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి దొంగలను తొందర్లోనే పట్టుకుంటామని పోలీసు వారు తెలియజేశారు.




## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**మరిపెడ, విశాలభారతి:** ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యున్నతమైన మార్కులను సాధించి ప్రతిభను చాటారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో బైపిసి విభాగం నందు బి. నవీన్ 911మార్కులు, ఏ మధు 874 మార్కులు బి అఖిల్ 871 ఎం అనుష 837ఎంపీసీ విభాగం నందు బి అనురాధ 811మార్కులు హెచ్ఈసి విభాగము నందు జి గీతిక 578, జి నవ్య 543 సాధించగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో బి సంకీర్తన 417 మార్కులు, దేవరశెట్టి మనోహర్ 403 మార్కులు, బైపీసీ విభాగంలో బి సుదేష్ కుమారి 335 మార్కులు, టీ తరుణ్ కుమార్ 279 మార్కులు హెచ్ఈసి విభాగంలో పి సాయికుమార్ 347 మార్కులు సిసి విభాగంలో పి జస్వంత్ 221 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన కళాశాల విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వి శ్రీనివాసరావు , అధ్యాపక ఆజ్ఞాపకేతర బృందం అభినందనలు తెలియజేశారు.



# యోగా కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరణ

**చిట్యాల, విశాలభారతి:** మండలం ఉరుమడ్ల గ్రామంలో సుదర్శన క్రియ, మెడిటేషన్, యోగ కార్యక్రమాల కరపత్రాలని గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుండి ఉరుమడ్ల గ్రామంలో మూడు రోజులపాటు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ద్వారా 30 సంవత్సరాల అనుభవం కలిగిన శ్రీ శ్రీనివాస రావు గురూజీ చే గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడే సుదర్శన క్రియ, యోగ, మెడిటేషన్ క్లాస్ ద్వారా ప్రతి ఒక్కరు జీవితంలో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి, ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన నల్గొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జన్నపాల శ్రీను, బోయ స్వామి, పోలగోని శ్రీశైలం, మర్రి అశోక్, ఉడుగు పాండు, పోలగోని శంకరయ్య, మర్రి రమేష్, మాధగోని వెంకన్న, పోలగోని నరేష్, దినేష్, స్వామి, శివ, నరేష్, దిలీప్, లింగస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సంతోషి మాత దేవాలయంలో మానస దేవి విగ్రహ ప్రతిష్ట

**సూర్యాపేట, విశాలభారతి:** ఈనెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతనంగా మానసా దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవమును ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. బుధవారం దేవాలయంలో మానసా దేవి ప్రతిష్ట మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో మొట్టమొదటిసారిగా శ్రీ సంతోషి మాత దేవాలయంలో మానసా దేవి విగ్రహ ప్రతిష్టను ఈనెల 26 శుక్రవారం ఉదయం ఏడు గంటల 41 నిమిషములకు పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కర కమలములచే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎం.ఎల్.ఆర్ గుప్తా ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠా కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ఠా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి తోపాటు పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతము చేయాలన్నారు. మూడు రోజులపాటు జరుగు ఈ కార్యక్రమంలో బాగం గా మొదటి రోజు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ స్వస్తివాచనం, దీక్ష కంకణ ధారణ కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, మానసా దేవి మూల మంత్ర సహిత మంటప ఆవాహన దేవతల హోమం జలాధివాసం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్ నరేంద్రుని విద్యాసాగర్ రావు బెలిదే అశోక్ , దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, గోపారపు రాజు, పాలవరపు రామమూర్తి,నాగమణి, ప్రభావతి, కక్కిరేణి పద్మ, అశోక లక్ష్మి, లీల ,కవిత ,జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ అర్చకులు భట్టారం వంశీకృష్ణ శర్మ, ధరూరి కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి వేగంగా జరగాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**సూర్యాపేట, విశాలభారతి:** కౌలు రైతులు అధైర్య పడవద్దని ఐరిష్ తో సంబంధం లేకుండా రైతుకు వచ్చిన ఓటీపీని కౌలు రైతుకు తెలియజేయాలని, ఓటిపిని ఓపి యం యస్ లో అప్లోడ్ చేయడం ద్వారా కౌవులు రైతు ఖాతాలో మూడు రోజులలో డబ్బులు జమ అవుతాయని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. బుధవారం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలోని రైతులు గన్ని బ్యాగులు సరిగా ఉండటం లేదని ధాన్యాన్ని నింపేటప్పుడు అంతా కిందకు కారుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వెంటనే పౌరసరఫరాల అధికారులకు తెలిపి గన్ని బ్యాగులు మంచివి అన్ని కేంద్రాలకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నూతనకల్, జాజిరెడ్డిగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపవలసిందిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఏ మిల్లుకు ట్యాగ్ చేశారు. మిల్లుకు ధాన్యాన్ని తరలించాలని ధాన్యాన్ని కొనుగోలు చేసిన రోజే మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఇప్పటివరకు 1,09,256 ఎం టి ఎస్ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి గ్రామం వద్ద గల నాగార్జున పార్ బాయిల్డ్ ఇండస్ట్రీస్ లో కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మిల్లు నందు దిగుమతి అవుతున్న ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి రోజువారి లక్ష్యం మేరకు మిల్లింగ్ పూర్తి చేయాలని మిల్లు యజమాని కే. ఆంజనేయులుకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మిల్లు యజమానితో ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారుగా 50వేల బస్తాలను దిగుమతి చేసుకున్నామని, 30 మంది హమాలీలు రోజుకు 6 నుంచి 8 లారీల ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నారని, సీఎంఆర్ కూడా 45 శాతాన్ని పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏపీఎం వెంకన్న, సెంట్రింగ్ ఇన్చార్జి పుష్పలత, ఎంబీఏ శ్రీధర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యా జర మా గ్రామాన్ని పట్టించుకోండి

- శాపంలా మారిన ఆ ఊరి ప్రధాన రహదారి
- ఇసుక మాఫియా వల్లనే ఈ పరిస్థితి అంటున్న ప్రజలు
- బీటీ రోడ్డు వేయాలని వేడుకుంటున్న గ్రామస్తులు



**మణుగూరు, విశాలభారతి :** మున్సిపాలిటీ అధికారులకు ఇంటి పన్నుల కోసమే ఈ గ్రామం గుర్తుకు వస్తుందే తప్ప మున్సిపాలిటీ లో కమలాపురం అనే గ్రామం ఉంది ఆ ఊరికి చెత్త బండిని పంపించాలని గాని, ఇంటి ఇంటికి మంచినీటి సదుపాయం అందుతుందా అని కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు ఈ ఊరినీ పట్టించుకోవడం లేదు. ఇది ఎండాకాలం కావడంతో మంచినీరు కూడా కరువైపోతుందని స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ ఊరికి ప్రధానంగా ప్రధాన రహదారే శాపంలా మారింది. అడుగడుగునా గుంతల మయంగా మారి ఆటోలు, ద్విచక్ర వాహనాలు సైతం నడిపించలేని పరిస్థితి నెలకొన్నది. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుండి కట్టుమల్లారం గ్రామం వరకు బీటి రోడ్డు వేశారు. కానీ మిగతా రోడ్డు పనులను అధికారులు మరిచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయిగూడెం కమలాపురం నుండి ద్విచక్ర వాహనాలతో ఆటోలలో మణుగూరు కి ప్రజలు నిత్యం రాకపోకలను కొనసాగిస్తుంటారు. ఈ రోడ్డు వెంట ప్రయాణం చేయాలంటేనే ఒళ్ళు హూనం కాక తప్పడం లేదని మా బాధలను పట్టించుకునే నాయకుడే కరువయ్యాడని ఈ గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కేవలం ఓట్ల కోసమే తప్ప మా గ్రామానికి ఏ నాయకుడు రాడు అని, మా బాధలను పట్టించుకోరని ఈ ప్రధాన రహదారికి కనీసం మరమ్మతులు చేసేవారే కరువయ్యారని వాహనదారులు, గ్రామస్తులు పేర్కొంటున్నారు.



## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- అసాంఘిక శక్తులకు సహకరించవద్దు
- మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి

**పినపాక, విశాలభారతి :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు అని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం పినపాక మండలం లో సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో ఆదివాసీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పిట్టతోగు వలస ఆదివాసీ గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. వలస ఆదివాసీలకు ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు జరిగే అవకాశం ఉంటుందని కావున అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే తెలపాలని కోరారు. అసాంఘిక శక్తులకు ఆశ్రమం కల్పించ వద్దని కోరారు. ఏజెన్సీలో అనేక ఆదివాసి గ్రామాల్లో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చేగర్శల,జానంపేట,కిష్టాపురం,ఏదూళ్ళ బయ్యారం, పోలింగ్ కేంద్రాలను డి.ఎస్పీ రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాంకులతో మెరిసిన కవితా కాలేజీ విద్యార్థులు



**కోదాడ, విశాలభారతి:** రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కోదాడ పట్టణంకు చెందిన శ్రీవిద్య కవిత కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో కళాశాలకు మంచి పేరును తీసుకొచ్చారని కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో శ్రీవిద్య కవిత కళాశాలల విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు చెన్నా కావ్య 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకు సాధించినది. ఎలమర్తి ప్రహర్షిని, గంగుల వెంకటేష్ 466 మార్కులతో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంకు సాధించారు. కారంశెట్టి సాయి చరణ్, మద్దిశెట్టి గాయత్రి 465 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించారు. బైపీసీ విభాగంలో కుంభజడ సౌమ్య 440 మార్కులకు 433 మార్కులు సాధించడం జరిగినది. రాష్ట్రస్థాయి ర్యాంకులు తీసుకొచ్చి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపల్ రఘు అభినందించారు.



## నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి

- అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలి
- మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

**మరిపెడ, విశాలభారతి:** నాణ్యమైన సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో బందు వీరన్న, వెంకటలక్ష్మి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసి చరణ్ టెంట్ హౌసు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. నేటియువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించి ఆర్థికంగా రాణించాలన్నారు. యువత ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించినవారు అవుతారని తెలిపారు. ఎవ్వరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, ఆశించకుండా తన కాళ్లపై తానునిలబడేందుకు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ము నరేష్, నాయకులు కొమ్ము చంద్రశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షుడు బందు పరశురాములు, రాంపెల్లి నాగన్న, మాద్గుల సోమయ్య, దూడపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రం విద్యాబుద్ధులు నేర్పే దేవాలయం

**మరిపెడ, విశాలభారతి:** జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల మేజర్ గ్రామపంచాయతీ ఎల్లంపేట సెక్టర్ నందు అంగన్వాడి ఎల్లంపేట వన్ సెక్టర్ నందు అంగన్వాడి టీచర్ లింగోస్ (ఈసీసీఈ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం దేవాలయం లాంటిదని, తల్లి బిడ్డ క్షేమాన్ని ఎప్పుడు పరిరక్షిస్తుందని, గర్భిణి దగ్గర నుంచి మొదలుపెడితే పిల్లలు ఐదు సంవత్సరాలు వచ్చే అంతవరకు వాళ్లకు అనేక రకాల పోషక ఆహారాలను అందిస్తూ ప్రతిరోజు గుడ్డు, పాలును, గర్భిణీలకు మరియు బాలింతలకు అందిస్తూ వాళ్ల క్షేమాన్ని ఎప్పుడు దగ్గరుండి చూసుకునే ఏకైక కేంద్రం అంగన్వాడీ కేంద్రంలో బాలమృతం పోషక పాదార్థాలు చాలా తల్లి బిడ్డను ఎంతో ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఎల్లంపేట వన్ టీచర్ లింగోస్, అంగన్వాడి హెల్పర్ ఏకాంతమ్మ, గర్భిణీలు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన భవిత కళాశాల విద్యార్థులు

**సూర్యాపేట, విశాలభారతి:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో భవిత కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు, భవిత కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని భవిత, శ్లోక విద్యాసంస్థల కరస్పాండెంట్ మారం వెంకట్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ నందు అక్కినపల్లి రమ్యశ్రీ 440 మార్కుల గాను 436 సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించినట్లు తెలిపారు. కొంగల మధుమిత 434 మార్కులు సాధించగా, అదేవిధంగా ఎంపీసీ విభాగం నందు భూక్య గోపీచంద్ 470 మార్కులకు గాను 465, ఇరుగుదిండ్ల మాన్యత 464, తుమ్మెటి సంపత్ రెడ్డి 464 మార్కులు సాధించారని వెల్లడించారు. వీరితోపాటు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ నందు భయ్యా శివాని 1000 మార్కుల గాను 987, మట్టిపల్లి అశ్విని 978, బైపీసీ నందు రాయిరాల లికిత 974 మార్కులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయభేరి

- ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ
- రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవుతారు



**పినపాక, విశాలభారతి :** ఆగస్టు 15 లోపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తాడని, రైతు బాంధవుడుగా చరిత్రలో నిలిచిపోతాడని, మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. బుధవారం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నాయని, ఎన్నికల అనంతరం మిగతా మిగిలిన హామీ కూడా అమలు చేస్తామని, ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేయాలో అర్థం కాక బస్సు యాత్ర పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల పదేళ్ల ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే చోటుచేసుకున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని, ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీని ప్రజలు సముద్రంలో కలుపుతారని అన్నారు. రాష్ట్రంలోనే అన్నింటికంటే మహబూబాబాద్ పార్లమెంట్లో రెండు లక్షల మెజారిటీతో అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించి తీరుతామన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనేనని స్పష్టం చేసారు.



## గ్రామపంచాయతీలో సమస్యలు ఉంటే నేరుగా తెలపండి

- పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు

**పినపాక, విశాలభారతి :** గ్రామపంచాయతీలో సమస్యలు ఉంటే నేరుగా తనకు నేరుగా గాని లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాని తెలియజేయాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు మండల ప్రజలను కోరారు. బుధవారం పినపాక మండలం జగ్గారం, పాండురంగాపురం,పాత రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో పర్యటించారు. జగ్గారం గ్రామంలో ఆదివాసీ సంఘం నాయకులు గోగ్గల రామకృష్ణ దొర తమ గ్రామ పంచాయతీలోసమస్యలు ఉన్నాయని ఎంపీఓకు తెలపడంతో ఆ ప్రాంతానికి వెళ్లి నేరుగా గ్రామస్తులు వాడికి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో ఎన్ని సార్లు పంచాయతీలకు చెప్పిన ప్రయోజనం లేదని ఆయన ముందు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదన విన్న ఎంపీఓ వెంటనే సమస్యను పరిష్కరించాలని, వెంటనే తాగునీరు అందించాలని స్థానిక సెక్రటరీని ఆదేశించారు. తమ సమస్య తెలిపిన వెంటనే స్పందించిన ఎంపీ ఓ కు గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పలు గ్రామపంచాయతీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి సమస్య పైనే కాకుండా గ్రామ పంచాయతీలలో పంచాయతీ విధులను సైతం నిర్వహించాలని సెక్రటరీలకు సూచించారు. చెత్తను డంపింగ్ షెడ్ లకు తరలించడం తప్పనిసరి అని తెలియజేశారు. అనంతరం వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చంద్రకుమార్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కు భారీగా తరలిన కూకట్ పల్లి నాయకులు...

**కూకట్ పల్లి, విశాల భారతి** బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసే ప్రజలు రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తారని కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన గోలి రశ్మిత



**కూకట్ పల్లి, విశాలభారతి :** 20232024 విద్యా సంవత్సరం మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఎల్బీనగర్ లోని అవినాష్ కాలేజ్ లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం ఇ సి గ్రూపును తీసుకొని చదువుతున్న గోలి రశ్మిత ఇంటర్ ఫలితాల్లో 496/500 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థాయిని సాధించి ప్రభంజనం సృష్టించింది. రామంతపూర్ పరిధిలోనీ కె సి ఆర్ నగర్ లో నివాసముంటున్న గోలి శ్రీనివాస్, రమాదేవి దంపతుల ప్రథమ పుత్రిక గోలి రశ్మిత రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు విద్యార్థినికి అభినందనలు తెలిపరు. వారింట పండుగ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని బంధుమిత్రులు శ్రేయోభిలాషులు విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## అంగరంగ వైభవంగా శ్రీరామచంద్ర స్వామి రథోత్సవం

**విశాలభారతి , ఇబ్రహీంపట్నం** యాచారం మండలంలోని నల్లవెల్లి బొగ్గుల గుట్ట శ్రీ రామ చంద్ర స్వామి ఆలయంలో ఆలయ రథోత్సవాన్ని బుధవారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అభిషేక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కలు చెల్లించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా ఎంతో పేరుగాంచిన ఆలయంగా ఉందని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాసాని సత్యనారాయణ,బుచ్చిరెడ్డి, ఊడతల జంగయ్య, గండికోట లక్ష్మీపతి, పాలకూరల లక్ష్మీపతి , కాసాని రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడకంటి శేఖర్ గౌడ్ పార్టీ , నాయకులు మస్కు నర్సింహ, గజ్జి రామకృష్ణ, మూడేడ్ల వెంకట్ రెడ్డి, వరికుప్పల సుధాకర్, వివిధ గ్రామాల నుండి చేసిన భక్తులు, భారీ ఏత్తున పాల్గొన్నారు...






## ఓయూ 107వ, వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా 2కె ,రన్

**సికింద్రాబాద్, విశాలభారతి:**ఉస్మానియా విశ్వ విద్యాలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. లక్షలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రపంచ యవనికపై తనదైన ముద్ర వేసుకున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభించి 107 సంవత్సరాల సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను 2కె ,రన్ ను ఓయూ వీసీ ప్రో. రవిందర్ ప్రారంభించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాల నుంచి ప్రారంభమైన రన్ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఇటీవలే ఆవిష్కృతమైన సెంటినరీ ఫైలాన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఉస్మానియాతో ప్రత్యక్షంగా పరోక్షంగా అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ప్రో. రవిందర్ పిలుపునిచ్చారు. మూడేళ్లుగా క్రమం తప్పకుండా ఉస్మానియా తక్ష్ పేరుతో విశ్వవిద్యాలయ వార్షికోత్సవాలను జరుపుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఓయూ అభివృద్ధి తరతరాలుగా కొనసాగాలన్న ఆయన ఇందుకోసం తక్ష్ లాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్ని అభిప్రాయపడ్డారు. కనెక్ట్ టు రీ కనెక్ట్ పేరుతో పూర్వ విద్యార్థులను ఓయూ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన విదానాన్ని వెల్లడించారు. యూపీఎస్సీ సివిల్స్ సహా ఇటీవల వెల్లడైన పోటీ పరీక్షల ఫలితాల్లో ఉస్మానియా విద్యార్థులు అగ్రభాగాన నిలచారన్నారు. ఇది ఓయూ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేస్తుందని అన్నారు. రిజిస్ట్రార్ ప్రో. పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. ఉస్మానియా విశ్వవిద్యాలయ విజయపతాకాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. వార్షికోత్సవాల సందర్భంగా ఆయా విభాగాలు ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. పెద్ద ఎత్తున విద్యార్థుల భాగస్వామ్యంతో ఉస్మానియా తక్ష్ 2024 నూతన ఉత్తేజంతో ప్రారంభమైందని యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులకే పరిమితం కాకుండా సాధారణ ప్రజలను సైతం భాగస్వామ్యం చేసేలా రెండో రోజు ఓపెన్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడో రోజు ఈ నెల 26న ఠాగూర్ ఆడిటోరియంలో జరగనున్న ఓయూ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాక్ లో ప్రొపెసర్స్ ,ఉద్యోగులు , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యూజీసీ డీన్ ప్రో.గడ్డం మల్లేష్ , విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య రాజేంద్ర నాయక్ సహా ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఫైలాన్ వద్ద 2కె నడక ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి.



## ఉప ఎన్నికల ప్రచారంలో కారు జోరు

- ఓటర్లతో మమేకమవుతున్న నివేదిత

**విశాలభారతి, కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఐదో వార్డ్ పరిధిలోని వాల్మీకి నగర్, మహాత్మా గాంధీ నగర్ లో బీఆర్ఎస్ ప్రచారానికి జనం నీరాజనాలు పలికారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ఆధ్వర్యంలో క్యాంపెయిన్ జోరుగా సాగింది. ఇంటింటికి తిరుగుతూ ఆమె ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నివేదితకు జనం బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ కే ఓటేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దల నరసింహ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు పెంట శ్రీహరి, రావుల సతీష్, అశోక్, బబ్లు, యాదగిరి, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూమినీ కబ్జా చేస్తే కఠిన చర్యలు

- కీసర తహశీల్దార్ అశోక్ కుమార్.

**విశాల భారతి,కీసర** : కీసర గ్రామంలోని సర్వే నంబర్ 315 లోని ప్రభుత్వ భూమినీ త్వరలో సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయనున్న కీసర తహశీల్దార్ అశోక్ కుమార్.బుధవారం మీడియాతో మాట్లాడిన కీసర తహశీల్దార్ అశోక్ కుమార్ మండలంలో ఎవరైనా ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు తప్పవు అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం సర్వ సభ్య సమావేశంలో కీసర గ్రామంలోని సర్వే నంబర్ 315 లో కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు అలాగే చెట్లు పెట్టారు అని సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి సభ దృష్టికి తీసుకరవడం జరిగింది.సోమవారం నాడే 315 లో ఇల్లిగల్ ఎంక్రొచ్ మెంట్ అయ్యారు అని మ దృష్టికి వచ్చింది అని అన్నారు.వచ్చిన వెంటనే మా సిబ్బందిని పంపి అట్టి ఫెన్సింగ్ అలాగే చెట్లను తొలగించడం జరిగింది అని అన్నారు.త్వరలో 315 ప్రభుత్వ భూమిని సర్వే చేయడానికి సర్వేయర్ కి చెప్పడం జరిగింది అని అన్నారు.



## హస్తం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

- కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు
- వరుస షాక్ లతో గులాబీ పార్టీ సతమతం



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. గులాబీ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు, మునగనూరు కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. బుధవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి అమరేందర్ రెడ్డి తీర్థం పుచ్చుకున్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటిలను నమ్మిన రాష్ట్ర ప్రజలు పార్టీని ఎంతగానో ఆదరిస్తున్నారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మట్టుబెట్టారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపైనా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలయిందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సుమారు 14 సీట్లు గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, బొక్క వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 13 సంవత్సరాలుగా స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టిస్తున్న తపస్య

- ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన చైర్మన్ ముప్పాల శ్రీధర్.

**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడంపై తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజిమెంట్ ఆనందం వ్యక్తం చేసింది. హైదరాబాద్ లకిడికపుల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తపస్య అధ్యాపకులు ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్దులను తపస్య విద్యా సంస్థల చైర్మన్ ముప్పాల శ్రీధర్, అధ్యాపకులు అభినందించారు. అధ్యాపకుల సలహాలు, కృషి తల్లిదండ్రుల సహకారం వల్లనే ఈ ర్యాంకులు సాధించామని విద్యార్థులు తెలియజేసారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంఈసీ 496 మార్కులతో ప్రణతి స్టేట్ ఫస్ట్ మార్క్ సాధించిందని, సిఈసిలో ఇద్దరు విద్యార్థులు 494 మార్కులు స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించారని, చైర్మన్ ముప్పాల శ్రీధర్ తెలిపారు. నిరంతర పర్యవేక్షణ వల్లే వరుసగా 13వ సంవత్సరాలుగా తమ విద్యార్థులు రాష్ట్ర మార్కులు ( మొదటి ర్యాంకులు) సాధిస్తున్నారని తెలిపారు. అలాగే రెండోవ సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని వెల్లడించారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన పలువురు విద్యార్థిని, విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఇంటర్ రెండవ సంవత్సరంలో చల్ల భరత్ రెడ్డి 985 మార్కులు సాధించాడు. తమకు మంచి మార్కులు రావడానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, యాజమాన్య కృషి వల్లే రాష్ట్ర స్థాయి మార్కులు సాధించామని విద్యార్థులు తెలిపారు.



## హస్తం గుర్తుకే ఓటేద్దాం.. కాంగ్రెస్ పార్టీ నే గెలిపిద్దాం

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.

**కూకట్ పల్లి, విశాలభారతి:**చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి ఆల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసక్తి ఉన్నవారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్ కాలనీలోని గడప గడపకు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, యాదగిరి, అగ్రవాసు, మహేష్, వసంత, సిద్దయ్య, మీసాల జనయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆశయాలు మీకు ఉంటే అవకాశాలు ఎన్నో

- అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- సివిల్ ర్యాంకర్ మెరుగు కౌశిక్

**సికింద్రాబాద్ , విశాలభారతి:** ఆశయాలు లక్ష్యాలు అంటూ మీకు ఉంటే సమాజంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి ఉన్నాయని ఇటీవలే సివిల్స్ లో 82వ, ర్యాంకును పొందిన మెరుగు కౌశిక్ అన్నారు. బుధవారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మరియు ఇంజనీరింగ్ కళాశాల అల్యూమిని సంయుక్త ఆధ్వర్యంలో " విద్యార్థులకు మొటివేషన్ అల్యూమిని టాక్ " కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెరుగు కౌశిక్ మాట్లాడుతూ. తాను ఒకవైపు జాబు చేస్తూనే ఎలా సివిల్స్ కు ప్రిపరేషన్ అయ్యాను మరియు లాక్ డౌన్ సమయాన్ని ఆన్లైన్ క్లాస్ ల ద్వారా ఎలా సద్వినియం చేసుకున్నానో వివరించారు. తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రిలిమ్స్ కు ఎలా ప్రిపేర్ అయ్యాను తన ఇంటర్వ్యూ ఎలా జరిగిందో తాను వివరించారు. యూట్యూబ్ ద్వారా పలు పలు వీడియోలు చూసి మరియు గతంలో ర్యాంక్స్ సాధించిన వారి యొక్క విజయ గాధలు విని మరియు పలు మార్లు మాకు టెస్టులు రాసి సన్నద్ధమైనని నిత్యం ఎనిమిది గంటలు ప్రిపరేషన్ అయ్యానని కౌశిక్ పేర్కొన్నారు. ఆశయం మనకుంటే అవకాశాలు ఎన్నో ఉన్నాయని ఆయన సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. పైడిమర్రి చంద్రశేఖర్ , ఓయూ ఇంజనీరింగ్ కళాశాల అలుమిన అధ్యక్షుడు డాక్టర్ దేవరకొండ. విజయ్ కుమార్ సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ప్రొ. రాజశేఖర్ పలు విభాగాల ప్రొపెసర్స్ , విద్యార్థులు , అధ్యాపకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల భరిలో మాజీ కేంద్ర మంత్రి,కాంగ్రెస్ రెబల్ గా పోటీ



**విశాలభారతి,కంటోన్మెంట్ :**కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ కంటోన్మెంట్ కాంగ్రెస్ లో సెగా లేపారు. ఉన్నట్టుండి ఉప ఎన్నికల భరిలో నిలిచారు. నామినేషన్ దాకాలు చేసి అందరిని ఆశ్చర్యానికిగురి చేశారు.స్థానిక కాంగ్రెస్ పాలకులు సీనియర్లను విస్మరించారని ఆరోపించారు.మారేడుపల్లి ..కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తాను ప్రస్తుతం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు పార్టీ అధిష్టాన వర్గం ఇప్పటికైనా తనను గుర్తించి బీఫామ్ ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానంను డిమాండ్ చేశారు. బుధవారం మహేంద్ర హిల్స్ లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. తాను ఎంతో కాలం నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని వివిధ హోదాల్లో పార్టీలో పని చేస్తూ కన్నతల్లి కన్నా ఎక్కువగా ఆదరించి జనరల్ సీట్లో కూడా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడిగా మల్కాజ్గిరి నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చి మంత్రిగా చేశారని, ఇలాంటి ఆదరించిన నాకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వేల పేరిట నాకు అన్యాయం చేసిందని ఆ ఫేక్ సర్వేలను పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధిష్టానం తన వైపు ఉన్నప్పటికీ రాష్ట్ర కమిటీ గుర్తించలేదని చిన్న చూపు చూసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు మండల పరిధిలోని పోచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ సీతారామస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు బిక్షపతి, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జై హనుమాన్ తెలుగు ప్రేక్షకులు గర్వపడేలా వుంటుంది

**: డైరెక్టర్ ప్రశాంత్ వర్మ**



.క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' 25 కేంద్రాలలో 100 రోజుల రన్ పూర్తి చేసుకుంది. మంచి సెంటర్లలో ఈ హిస్టారికల్ మైల్ స్టోన్ ని చేరుకుంది. 92 ఏళ్ల టాలీవుడ్ చరిత్రలో హనుమాన్ ఆల్ టైమ్ సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల మార్కును వసూలు చేసింది. ఓవర్సీస్‌లో 5 మిలియన్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. రీజనబుల్ టిక్కెట్ ధరలు ఉన్నప్పటికీ, హనుమాన్ అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ చిత్రం పాన్ ఇండియాగా విడుదలైంది. ఇది హిందీతో సహా అన్ని భాషలలో కమర్షియల్ హిట్‌గా నిలిచింది. హనుమాన్ విజయవంతంగా వందరోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర యూనిట్ గ్రాండ్ గా సెలబ్రేషన్ నిర్వహించింది. హనుమాన్ హిస్టారిక్ 100 డేస్ సెలబ్రేషన్స్ లో దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు. హనుమన్ యాభై రోజుల వేడుక జరిగిన సమయంలో నిర్మాత నిరంజన్ గారు మనం వంద రోజుల వేడుక కూడా చేయగలుగుతామని అన్నారు. కానీ నేను నమ్మలేదు. కాకపోతే మీరంతా దాన్ని నిజం చేశారు. ఇంద్ర, సమరసింహా రెడ్డి, నువ్వునాకు నచ్చావ్, ఖుషి, పోకిరి నాకు బాగా గుర్తున్న వంద రోజుల వేడుకలు జరుపుకున్న సినిమాలు. నేను డైరెక్టర్ అయిన తర్వాత సినిమా అంటే ఒక వీకెండ్ అయిపోయింది. అలాంటి ఈ జనరేషన్ లో వందవ రోజు కూడా థియేటర్స్ కి వచ్చి సినిమా చుస్తున్నారంటే చాలా అదృష్టంగా ఫీలౌతున్నాను. హనుమాన్ థియేటర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా అని మొదటి నుంచి చెప్పాం. దాన్ని నిలబెట్టుకున్నందుకు ఆనందంగా వుంది. ఈ వంద రోజుల్లో ప్రతి రోజు సినిమా తొలి రోజుకు వచ్చిన స్పందనే లభిస్తోంది. ఇంత అదృష్టాన్ని కల్పించిన హనుమంతుల వారికి, రాములవారికి రుణపడి వుంటాను. తేజ, నిరంజన్ గారు, వరు, సముద్రఖని గారు టీం అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. పీవీసియు కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇది చాలా కాలంగా కన్న కల. రానున్న ఇరవై ఏళ్ళు దీనిపై స్పెండ్ చేయబోతున్నాను. ఈ యూనివర్స్ లో మీరు చేసే పాత్రలు మళ్ళీ రాబోతున్నాయి. సముద్రఖని గారు విభీషుడిగా కనిపించబోతున్నారు. తేజ హను మాన్ గా కొనసాగుతారు. కొన్ని సర్ ప్రైజ్ పాత్రలు కూడా రాబోతున్నాయి. పీవీసియు లో అన్ని పరిశ్రమల నుంచి చాలా పెద్ద స్టార్స్ కనిపించబోతున్నారు. పీవీసియు నుంచి వచ్చే సినిమాలు మీ అందరి అంచనాలు అందుకొని మిమ్మల్ని ఆనందపరుస్తాయి. తెలుగు ఆడియన్స్ గర్వపడేలా చేస్తామని నమ్మకంగా చెబుతున్నాను. జైహనుమాన్ ని బిగ్గెస్ట్ ఫిల్మ్ గా రూపొందిస్తున్నాం. గొప్ప ఎమోషన్స్ కనెక్ట్ వీఎఫ్ఎక్స్ అన్నీ వుంటాయి. మీరు ఇలానే సపోర్ట్ చేసి ఆ సినిమాని వంద రోజులు ఆడేలా చేస్తారని కోరుకుంటున్నాను. అందరికీ ధన్యవాదాలు. జైశ్రీరామ్.. జై హనుమాన్' అన్నారు.

# మే 1న పుష్ప-2 ది రూల్ టైటిల్ సాంగ్

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇక ప్రస్తుతం నిర్మాణంలో వున్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి ఎటువంటి అప్‌డేట్ అయినా సన్సేషన్. ఇటీవల ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ టీజర్‌కు వచ్చిన స్పందన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీజర్ విడుదలైనప్పటి నుండి నాన్‌స్టాప్‌గా 138 గంటల పాటు యూట్యూబ్‌లో ట్రెండింగ్ వన్‌లో వుండి కొత్త రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా పుష్ప -2 ది రూల్ కొత్త అప్‌డేట్ వచ్చేసింది. యువ సంగీత కెరటం దేవి శ్రీప్రసాద్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం పాటల్లోంచి మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను మే 1న ఉదయం 11:07 నిమిషాలకు విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించింది చిత్రబృందం. దీనికి సంబంధించిన 20 సెకండ్ల ప్రోమోను బుధవారం విడుదల చేశారు మేకర్స్... పుష్ప పుష్ప పుష్ప పుష్పరాజ్ అంటూ కొనసాగే ఈ టైటిల్ సాంగ్ ఎంతో పవర్‌ఫుల్‌గా వుండబోతుందని ఈ ప్రోమో చూస్తే తెలుస్తుంది. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మే 25న వరల్డ్ వైడ్‌గా 'లవ్ మీ- ఇఫ్ యు డేర్'



టాలెంటెడ్ యాక్టర్స్ ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా మే 25న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. రానున్న వేసవిలో వెన్నులో వణుకు పుట్టించేలా ఓ ఆత్మ ప్రేమకథతో బ్లాక్ బస్టర్ సాధిస్తామని దర్శక, నిర్మాతలు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో వేగాన్ని పెంచుతున్నారు. ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి స్టార్ సినిమాటోగ్రాఫర్ పి.సి.శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించగా, అవినాష్ కొల్ల ఆర్ట్, ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి సంగీతాన్ని అందించారు.



# 'ది ఢిల్లీ ఫైల్స్' ఈ ఏడాది ప్రారంభం-




విజయవంతమైన చిత్రం 'ది కాశ్మీర్ ఫైల్స్' తో బాలీవుడ్‌లోకి ప్రవేశించిన టాలీవుడ్ ప్రముఖ ప్రొడక్షన్ హౌస్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రితో కలిసి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'ది ఢిల్లీ ఫైల్స్' కోసం జతకట్టనుంది. తాజాగా దర్శకుడు, నిర్మాత ఒక అప్‌డేట్‌తో ముందుకు వచ్చారు. ది ఢిల్లీ ఫైల్స్ ఈ సంవత్సరం సెట్స్‌పైకి వెళ్తుందని, వచ్చే ఏడాది విడుదలౌతుందని వివేక్ అగ్నిహోత్రి ధృవీకరించారు. 'షెడ్యూల్ ప్రకారం #TheDelhiFiles ఈ సంవత్సరం ప్రారంభమౌతుంది. వచ్చే ఏడాది విడుదల. బిగ్ స్టార్లు లేరు. బిగ్ కంటెంట్ మాత్రమే" అని వివేక్ అగ్నిహోత్రి పేర్కొన్నారు. దర్శకుడి స్టేట్మెంట్ పై అభిషేక్ అగర్వాల్ కూడా చిత్రం టైటిల్‌ను ట్యాగ్ చేయడం ద్వారా కన్ఫర్మ్ చేశారు .

# మత్తు కళ్లతో రకుల్

అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ ఈ మధ్య కాలంలో సినిమా ఆఫర్లను దక్కించుకోవడంలో విఫలం అవుతుంది. అంత మాత్రాన ఈ అమ్మడి క్రేజ్ తగ్గిందా అంటే ఖచ్చితంగా లేదు అనే సమాధానం వినిపిస్తోంది. సోషల్ మీడియాలో బాలీవుడ్ హీరోయిన్స్ రేంజ్ లో ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ప్రతి ఫోటో కూడా లక్షల్లో లైక్స్ ను దక్కించుకోవడంకు కారణం ఈ అమ్మడికి ఉన్న క్రేజ్ అనడంలో సందేహం లేదు. అలాంటి ఈ అమ్మడు మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. మత్తుగొలిపే కళ్లతో ఈ అమ్మడి అందం ఎంత చెప్పకున్నా తక్కువే అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. థైస్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో చేస్తూ ఈ అమ్మడి ఇచ్చిన ఫోజ్ లకు నెట్టింట కుర్రకారు ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందాల ముద్దుగుమ్మ కు పాపం ఆఫర్లు ఎందుకు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లి తర్వాత ఈ అమ్మడు అందాల ఆరబోత విషయంలో కాస్త తగ్గడం ఖాయం అనుకున్న వారికి షాక్ ఇస్తూ అంతకు మించి అందాల ఆరబోత చేస్తుంది. ఇదే జోరు కొనసాగితే మళ్లీ రకుల్ బిజీ అవ్వడం ఖాయం అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు' కాజల్ అగర్వాల్ "సత్యభామ" ఫస్ట్ సింగిల్

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న "సత్యభామ" సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ బిగిన్ అయ్యాయి. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'కళ్లారా..'ను రేపు రిలీజ్ చేయబోతున్నారు. రేపు మధ్యాహ్నం 3.06 నిమిషాలకు ఈ పాటను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'కళ్లారా..' పాటను క్వీన్ ఆఫ్ మెలొడీ శ్రేయా ఘోషల్ పాడారు. ఈ పాట కాజల్, నవీన్ చంద్ర లవ్ మేకింగ్ సాంగ్ గా ఉండబోతోంది. "సత్యభామ" సినిమాలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. "సత్యభామ" చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. "సత్యభామ" సినిమా మే 17వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది.



# 'శబరి'లో సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేశా... ప్రేక్షకులకు నచ్చుతాయి

**వరలక్ష్మి శరత్ కుమార్**

వెర్సటైల్ యాక్టర్ వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ తెలుగు మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు... 'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. అయితే, షూటింగ్ చాలా రోజుల తర్వాత స్టార్ట్ చేశా. టిపికల్ రెగ్యులర్ నెగిటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. ఆర్టిస్టుగా నేను ఈ పాత్ర చేయగలనని దర్శక నిర్మాతలు నమ్మారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయడానికి వాళ్లు ముందుకు వచ్చారు. అందుకు వాళ్లను మెచ్చుకోవాలి. ఖర్చు విషయంలో నిర్మాత రాజీ పడకుండా సినిమా తీశారు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది. లైఫే రిస్క్ అండీ. హిట్టూ ఫ్లాపులను ఎవరూ జడ్జ్ చేయలేరు. 'హనుమాన్' చిన్న సినిమా అనుకున్నారు. పెద్ద హిట్ అయ్యింది. 'నాంది', 'కోట బొమ్మాళీ పీఎస్' సినిమాలు అంత మంచి విజయాలు సాధిస్తాయని ఊహించలేదు. మేం ఒక డిఫరెంట్ సినిమా చేశాం. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది. 'శబరి' ప్రెస్‌మీట్ చూస్తే అందరూ నిర్మాత గురించి మాట్లాడారు. ఎందుకంటే... ఆయన జెన్యూన్ పర్సన్. ఎవరినీ చీట్ చేసే మెంటాలిటీ లేదు. అడగక ముందు పేమెంట్ వస్తుంది. బడ్జెట్ దాటినా మధ్యలో వదలకుండా సినిమా పూర్తి చేశారు.స్క్రీన్ ప్లే డ్రివెన్ సినిమా 'శబరి'. ప్రేక్షకులకు కొత్త థ్రిల్ ఇస్తుంది. డిఫరెంట్ యాక్షన్ ఉంటుంది. నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ఉంటాయి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.